

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
మంగళవారం 10 జూన్ 2025 పేజీలు 9

# జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభోత్సవం

## అన్ని పాఠశాలల్లో పండుగ వాతావరణంలాగా ఏర్పాట్లు చేయాలి

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః జిల్లాలో పాఠశాలల పునః ప్రారంబోత్సవం జూన్,12న జిల్లాలోని అన్ని పాఠశాలల్లో పండుగ వాతావరణంలాగా ఏర్పాట్లు చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారంర జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో విద్యా శాఖ,వైద్య సంక్షేమ శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్,12న పాఠశాలలు పునః ప్రారంభం అవుతున్నందున,అన్ని పాఠశాలల్లో పండుగ వాతావరణంగా ఉండాలని, పాఠశాలల్లో ప్రత్యేకంగా తోరణాలను కట్టి,వారి తల్లిదండ్రులకు స్వాగతం పలకాలన్నారు. జిల్లాలో 1,03,912 జతల ఏకరూప దుస్తులు,9,63,307 టె క్ట్స్ బుక్కులు,6,25,660 నోట్ బుక్కులు,1,47,951 కావల్సి ఉన్నవని,వాటిని జూన్12లోగా 100శాతం పిల్లలకు అందించాలని ఆదేశి ంచారు. బడిబాట యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని,దానిద్వారా పర్యవేక్షణ చేయాల, పాఠశాలల ప్రారంభం రోజున వసతి గృహాల్లోని కిచన్ రూమ్,,బెడ్ రూమ్,స్టోర్‌రూమ్,పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ చేపట్టాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పర్యవేక్షణ చేయాలని,ఏమైనా పెండింగ్ పేమెంట్స్ ఉంటే,వెంటనే డబ్బులు చెల్లించాలన్నారు. ఐదు సంవత్సరాల పైబడిన పిల్లలు 1941 మంది ఉన్నారని,వారందరూ పాఠశాలలకు వచ్చేలా చూడాలని,జిల్లాలో 21 భవిత సెంటర్లు ఉన్నాయని,వాటిని రెన్యూవేషన్ చేయాలన్నారు. ఏక్కడెక్కడ భవిత సెంటర్లు లేవో తెలపాలని,బాల్ భరోసా సర్వే అయిపోయిందని,డేటాను యాప్‌లో ఫీడ్ చేయడం జరిగిందని,సిడిపిఓలు,అంగవైకల్యంగల హార్ట్,క్రిటికల్ సర్జరీ చేయవల్సి ఉన్న పిల్లలకు తమ పరిధిలోని ఆరోగ్య కేంద్రాలకు తీసుకువెళ్ళి బాల్ భరోసాకింద వైద్య సేవలు అందించాలన్నారు. అమ్మ మాట,అంగన్‌వాడి బాట కార్యక్రమంలో రెండు సంవత్సరాలు పైగల పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాల్లో చేర్పించాలని సి.డి.పి.ఓ.,సూపర్‌వైజర్లు,అంగన్‌వాడిల వారిగా డేటాను అందజేయాలని, జూన్,12న అంగన్‌వాడి కేంద్రాలు పునః ప్రారంభం రోజున పిల్లలు, వారి పేరెంట్స్ వచ్చేలా పెద్ద ఏత్తున ప్రచారం చేయాలన్నారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, డిఎంహెచ్‌ఓ డా. వెంకటి,జిల్లా సంక్షేమ అధికారులు జి. ఆశన్న,ఆర్. కోటాజీ,ఇలియాజ్ అహ్మద్,డా. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### అన్ని డివిజన్‌లలో కనీస సదుపాయాల కల్పనకు

# నిధులు ఇవ్వండి

## ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్ లలో మౌలిక వసతుల కల్పనకు అవసర మైన నిధులు మంజూరు చేయాలని స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. సోమవారం ఆయన, జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్.వీ.కర్ణన్ ను కలిసి వినతిపత్రం అందజే శారు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..మల్కాజిగిరి నియోజకవర్గం లోని మౌలాలి, వినాయక్ నగర్,మల్కాజిగిరి, గౌతంనగర్, ఈస్ట్ ఆనంద్ బాగ్, నేరేడ్ మెట్, అల్వాల్, వెంకటాపురం, మచ్చ బొల్లారం డివిజన్ లలోని అనేక మురికివాడలు, కాలనీ లలో మౌలిక వసతులు కరువై స్థానికులు ప తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఆయా ప్రాంతాల్ల కనీస సదుపా యాలు కల్పించాలని ప్రజలు తనకు వినతి పత్రాలు సమర్పించారని తెలిపారు. కనీస సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత తనపై ఎంతో ఉన్నందునా, అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి కోరారు. దీనికి గ్రేటర్ కమిషనర్ సాను కూలంగా స్పందించారని త్వరలో నిధులు మంజూరవుతాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, మల్కాజిగిరి డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎన్.జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్, దోలి రమేష్, నరేందర్, జేఏసీ వెంకన్న, మేకల రాముయాదవ్, బైరు అనిల్,సిద్ధి రాములు,కిట్టు, కృాఎష్ణయాదవ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# మీ ఆస్తులు ఎవ్వరూ తీసుకెళ్లలేరు - నిశ్చింతగా ఉండండి

## • కమలానగర్ వాసులతో మధు యాష్కి గౌడ్ • రిజిస్ట్రేషన్ల నిలిపి వేతపై ఆర్డీవోతో మాట్లాడిన మధు యాష్కి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃహయత్‌నగర్ డివిజన్ పరిధజలోని కమలానగర్, ఆంధ్రకేసరినగర్ కాలనీలలో రిజిస్ట్రేషన్‌లపై స్టేటస్ కో విధించిన సమస్యను పరిష్కరిస్తామని టి పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఆయా కాలనీల అసోసియేషన్ల ఆహ్వానం మేరకు సోమవారం మధు యాష్కి కమలానగర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో యాష్కి మాట్లాడుతూ 40 ఏళ్ల కిందట చేసిన లేఅవుట్లను తమ ఇనాం భూములు అని పేర్కొంటు కొంత మంది కోర్టుకు వెళ్లి తమ వంటే చెల్లదన్నారు. కాలనీ వాసులు ముందే ఆర్డీవోతో మాట్లాడిన మధు యాష్కి ఏ ప్రాతిపాదికన రిజిస్ట్రేషన్ లపై స్టే విధిస్తారని ప్రశ్నించారు. తను కూడా న్యాయవాదినని, హై కోర్టు నుంచి నిర్దిష్టమైన ఆదేశాలు లేకుండా ఏ విధంగా రిజిస్ట్రేషన్ లపై స్టేటస్ కో ఇస్తారని ప్రశ్నించారు. రిజిస్ట్రేషన్లపై విధించిన స్టేను వెంటనే ఎత్తివేసేలా ఆర్డర్ ను రూపొందించి విడుదల చేయాలని సూచించారు. దీంతో స్పందించిన ఆర్డీవో త్వరలోనే తగిన ఆర్డర్‌ను విడుదల చేస్తామన్నారు. కొంత మంది నాయకులు తెర వెనుక ఉండి ఇలాంటి రిజిస్ట్రేషన్ల నిలిపి వేత చర్యలు చేపడతారని, బ్లాక్‌మెయిల్, బెదిరింపు లతో వసూళ్ల దందాకు తెర లేపారన్నారు. వారే స్టేటస్ కో ఇప్పించి వారి చుట్టు తిప్పించుకు ంటారని పేర్కొన్నారు. మీ ఆస్తులను ఎవరు స్వాధీనం

మిగతా 2లో



# డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం

## కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎప్పీఐ కాలనీ ప్రగతి ఎంక్లేవ్, మియాపూర్ విలేజ్ లలో ఉన్న పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృాఎద్ధి పనులపై జలమండలి అధికారులు జిఏం నారాయణ, డీజిఏం అమీరుద్దీన్, స్థానిక నాయకులు కాలనీ వాసులతో కలసి కాలనీలలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మాట్లాడుతూ కాలనీలలో నెలకొన్న డ్రైనేజ్ సమస్యలను పరిశీలించడం జరిగిందని, కాలనీలలో అసంపూర్తిగా మిగిలిపోయిన డ్రైనేజీ సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని అన్నారు. పొంగుతున్న మ్యాన్ హోల్ ల వద్ద పునరుద్ధరణ చేస్తామని, సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, మంచి నీటి వ్యవస్థను మెరుగుపరుస్తామని అన్నారు. కాలనీల వాసులకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు మేనేజర్ సునీత, వాటర్ వర్క్స్ వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, సూపర్వైజర్ లింగయ్య, హర్షద్, మియాపూర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుప్రజ, స్థానిక నాయకులు ఉమాకిషన్, రాఘవేంద్రరెడ్డి, శ్రీనివాస్, పాండు, రాంబాబు, ఉమామహేశ్వర రావు, శ్రీనివాస్, శివకుమార్, ఏబీఎన్ మూర్తి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలోని డివిజన్‌లలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై...జోనల్ కమిషనర్‌ను కలిసిన వి.జగదీశ్వర్ గౌడ్

గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేస్తానని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్ అన్నారు.సోమవారం శేరిలింగంపల్లి మున్సిపల్ జోనల్ కార్యాలయం లో జోనల్ కమిషనర్ హేమంత్ భోర్ఖడే తో నియోజకవర్గ పరిధిలోని అనేక డివిజన్లలో చేపట్టాల్సిన అభివృాఎద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ముఖ్యంగా వచ్చే వర్షాకాలంలో డ్రైనేజీ,రోడ్డు, సానిటైజేషన్ సంబంధిత అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాలని కోరారు,అధికారులు అందరూ డివిజన్లలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృాఎషి చేయాలని ఆయన కోరారు.



# భవాని శంకర ఆలయం పునర్నిర్మాణ కమిటీ ఏర్పాటు

## చైర్మన్‌గా మేడి సురేశ్‌కుమార్ ఎన్నిక!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : భవాని శంకర ఆలయం భోలక్‌పూర్ 'ఆలయ పునర్నిర్మాణ కమిటీ' ప్రమాణ స్వీకారోత్సవం సోఛవారం ఆలయ ప్రాంగణంలో జరిగింది. రాజ్యసభసభ్యుడు ఎం. అనిల్‌కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై కమిటీ సభ్యులను సత్కరించి అభినందించారు. పార్టీలో కష్టపడేవారికి పదవులు తప్పకావస్తాయని , రాజకీయాలకు అతీతంగా ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు పాటుపడాలని, అన్నిపండుగలను విజయవంతంగానిర్వహించాలని సూచించారు. ఛైర్మెన్‌గా మేడిసురేష్ కుమార్‌ను కమిటీసభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీసభ్యులు వీరే-ఎం.శ్వేత,బి.నర్సింగ్‌రావు,జీ.సాయిబాబా, పి.నీల్ చందర్,తంగె ళ్ళపల్లి క్రాంతి, కే.పరమేశ్,వైపి.రాజు, పి.లక్ష్మణ్, ఎం.రాజులు దేవాదాయ శాఖ నియమించింది. 1సంవత్సర కాలవ్యవధికి ఈ నియామకాలు జరిగాయి. ఈవో బి.జ్యోతి ,కాంగ్రెస్‌పార్టీ ముషీరాబాద్ నియోజకవర్గం అన్నిడివిజన్ల నేతలు పెద్ద సంఖ్యలో ఈప్రమాణ స్వీకారమహోత్సవానికి హాజరయ్యారు.ఛైర్మెన్‌గా ఎన్నికైన మేడిసురేశ్‌కుమార్ మాట్లాడుతూ తనకు ఈ పదవిని అందించిన పార్టీఅధిష్టానికి కృతజ్ఞతలు తెలిపారు. ఆనందం వ్యక్తం చేసారు. ఈ పదవిని విజయవంతం గా బాధ్యతగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## బంజారాహిల్స్ రోడ్డు నెం.12లోని ఐసిసిసి భవనంలో విజయవంతంగా అగ్ని ప్రమాద మాక్ డ్రిల్ కార్యక్రమ నిర్వహణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః బంజారాహిల్స్ రోడ్డు నెం.12లోని ఐసిసిసి భవనంలో సోమవారం టిజిఐసిసి డైరెక్టర్ ఆధ్వర్యంలో సమగ్ర అగ్ని ప్రమాద మాక్ డ్రిల్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ మాక్ డ్రిల్ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ,వైద్య ఆరోగ్య,మున్సిపల్,హైడ్రా, ఏన్.డి.ఆర్.ఎఫ్., ఆర్.అండ్ బి.,విద్యుత్,108 అంబులెన్స్,వాటర్‌వర్క్స్,నగర పోలీస్ విభాగం,ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ విభాగాలకు చెందిన అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. అగ్ని ప్రమాదం వంటి అత్యవసర పరిస్థితుల్లో భవనంలో పనిచేస్తున్న ఉద్యోగులను ఏలా సురక్షితంగా కాపాడాలి,వారు స్వచ్ఛంధంగా తమ ప్రాణాలను ఏలా కాపాడుకోవాలో మాక్ డ్రిల్ లక్ష్యం. ఈ సందర్భంగా డైరెక్టర్ బి. కమలాసన్‌రెడ్డి మాట్లాడుతూ 83.26 మీటర్ల ఏత్తుగల ఈ భవనంలో అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు పై అంతస్తుల్లో ఉన్న వారికి ఏక్కువ ప్రమాదం ఉంటుందన్నారు. అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ముందుగా మంటలను అదుపులోకిక తీసుకురావడానికి ప్రయత్నించాలన్నారు. ఫైర్ మార్షల్స్ ఏవరైనా మిస్ అయినట్లయితే కింది బృందాలను అప్రమత్తం చేస్తారని,ఇలాంటి మాక్ డ్రిల్స్‌ను ప్రతి నెల మొదటి శనివారం రోజున నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ మాక్ డ్రిల్‌ను ప్రత్యేకంగా పరిశీలించిన అనంతరం అందరిని నుద్దేశించి మాట్లాడుతూ బహుళ అంతస్థుల భవనాల్లో భవనాల్లో ఫైర్ మాక్ డ్రిల్ చాలా ముఖ్యమైనదని,ఇలాంటి భవనాల్లో విధులు నిర్వహించే ఉద్యోగులు తప్పనిసరిగ్గా భవన నిర్మాణం, అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ అలారం,అగ్ని మాపక భద్రతా పరికరాలు ఏక్కడ ఉన్నాయో తెలుసుకోవాలన్నారు. ఫైర్ అలారం మోగడంతో అక్కడున్న వారందరూ వెంటనే బయటకు వెళ్ళడానికి ప్రయత్నించగా, తొక్కి సలాటలు జరుగకుండా,ప్రశాంతంగా ఒకరి వెనుక ఒకరు వెళ్ళారు. పొగ ఉన్నట్లు అనుకరణ చేసినప్పుడు, ప్రజలు వంగిలేదా నేలమీద పాకుతూ వెళ్ళడం ప్రాక్టీస చేశారు. పొగ ఏక్కువగా ఉన్నప్పుడు ఊపిరి అందాలంటే కింది భాగంలో గాలి శుభ్రంగా ఉంటుందని అధికారులు తెలిపారు. బయటకు వచ్చిన తర్వాత అందరు ఒక నిర్ణీత సురక్షిత ప్రదేశంలో గుమిగూడారు. అక్కడ ఏంత మంది బయటికి వచ్చారో లేక్కించారు. అగ్నిమాపక శాఖ అధికారులు అక్కడే ఉండి సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అదనపు కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్, స్పెషల్ బ్రాంచ్ డి.సి.పి. కె. ఆపూర్వ రావు, డి.సి.పి. పుష్ప,ఎన్‌డిఆర్.ఎఫ్.నుంచి దామోదర్ సింగ్,ఫైర్ ఆఫీసర్ వెంకన్న,ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆస్తులు ఎవ్వరూ తీసుకెళ్లలేరు - నిశ్చింతగా ఉండండి

**మొదటి పేజి తరువాయి :** చేసుకోలేరని, కాలనీల వాసులంతా నిశ్చింతగా ఉండాలని సూచించారు. ఈకార్యక్రమంలో వనస్థలిపురం కార్పోరేటర్ ఆర్. వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ కార్పోరేటర్ సామ ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్‌గౌడ్, కమలానగర్ కాలనీ అధ్యక్షులు టి.వి రావు, ప్రధాన కార్యదర్శి సుబ్బారావు, ప్రతినిధి దివాకర్, న్యాయవాది వెంకటేశ్వర్లు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు పాశం అశోక్‌గౌడ్, నాయకులు పటోళ్ల మాధవరెడ్డి, రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## శనిసింగాపూర్‌లో ఉప్పల కుటుంబ సభ్యుల పూజలు



హయత్ నగర్, మేజర్ న్యూస్: మహారాష్ట్రలోని శని సింగపూర్ లో శని దేవుడికి ఉప్పల కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో డిపిసిసి ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా పాల్గొని అభిషేకం చేశారు. ఈ పూజల్లో ఆయన సతీమణి ఉప్పల స్వప్న, కొడుకు కోడలు సాయికిరణ్ శర్వారి, చిన్న కొడుకు సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## హయత్ నగర్‌లో ట్రంక్ లైన్ పనులు వెంటనే ప్రారంభించాలి




హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ లో ట్రంక్ లైన్ పండ్లు ప్రారంభించాలని జిహెచ్‌ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మనసురాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి కోరారు. సోమవారం నిర్వహించిన జిహెచ్‌ఎంసి అండ్ ఎస్బి ప్రజావాణిలో కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో మధ్యలో నిలిచిపోయిన ట్రంక్ లైన్ పనులు, నూతన తాగునీరు భూగర్భ డ్రైనేజీ లైన్ పనులను గురించి ఆయన చర్చించారు. వర్షాకాలం నేపథ్యంలో పాత డ్రైనేజీ లైన్ వ్యవస్థను వెంటనే పునరుద్ధరించాలని జయంను కోరగా, ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో జలమండలి ఏఈ రాజు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిపాటలో మనసు పరిమళం పుస్తక ఆవిష్కరణ



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :పల్లె జీవితంలోని వెతలను ఆటవెలదిలో చిత్రిక పట్టిన మట్టిపాట శతకంపై ప్రముఖ కవయిత్రి మోదేపల్లి శీనమ్మ లోతైన విశ్లేషణ చేశారని వక్తలు కొనియాడారు. రెండు దశాబ్దాల కిందటి పల్లెల దైన్యాన్ని మూలకవి డా. ఏనుగు నరసింహారెడ్డి మట్టిపాటలో చిత్రించిన విధానాన్ని తనదైన శైలిలో రచయిత్ర చర్చించారని పుస్తకావిష్కర్త గంటా మనోహర్ రెడ్డి అన్నారు. మోదేపల్లి శీనమ్మ రచించిన మట్టిపాటలో మనసు పరిమళం గ్రంధావిష్కరణ సభ జరిగింది.డా. పోరెడ్డి రంగయ్య అధ్యక్షతన రామదాసు సాహితీ కళా సేవా సంస్థ ఆధ్వర్యంలో జరిగింది. ఈ గ్రంథాన్ని అంకితం స్వీకరించిన కవి, గాయకుడు వాకిటి రామిరెడ్డి రచయిత్రికి ధన్యవాదాలు తెలుపుతూ సాహిత్య గ్రంథం అంకితం స్వీకరించడం తన అదృాఎష్టంగా పేర్కొన్నారు. సభాధ్యక్షులు పోరెడ్డి రంగయ్య మాట్లాడుతూ మట్టిపాట పుస్తకం గా రాకముందు నుండి ఆ పద్యాలు తనకు తెలిసినవేనని అది క్యాసెట్ గా రావడం పుస్తకంగా రావడం ఎంత ఆనందమో కేవలం ఆ గ్రంథమే ఒక విమర్శ గ్రంధానికి ఆకరంగా మారడం కూడా గొప్ప సాహిత్య చర్చనీయాంశం అన్నారు. ఈ కార్యక్రమంలో డా. చిల్లా రాజశేఖర్ రెడ్డి, సుప్రసిద్ధ సినీ కవి సాధనాల వెంకటస్వామి నాయుడు, డా. రాధా కుసుమ, కాటుకుట్టి రమేష్, తాళ్లూరి వెంకటకృాఎష్ణ, భీమా శ్రీనివాసరావు, దూత రామ కోటేశ్వరరావు,ఈడుపుగంటి పద్మ, నల్లపనేని నాగేశ్వరరావు, డా. రవీంద్రబాబు అరవా, జె వి కుమార్ చేపూరితోపాటు మూలకవి డా. ఏనుగు నరసింహారెడ్డి కూడా పాల్గొన్నారు. తన కావ్యం మీద ఒక విమర్శ గ్రంథమే రాసినందుకు ఆనందంగా ఉందని మోదేపల్లి శీనమ్మ ని అభినందిస్తూ కృా ఎతజ్ఞతలు చెప్పారు.

## ఫార్మాస్యూటికల్ పరిశోధనలో డాక్టర్ అఫ్రోజ్‌కు పీహెచ్‌డి



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఫార్మాస్యూటికల్ పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థి మొహమ్మద్ అఫ్రోజ్ ను డాక్టరేట్ వరించింది. నూతన హెటెరోసైక్లిక్ ఉత్పన్నాల రూపకల్పన, సంశ్లేషణ, వర్గీకరణ, జీవ మూల్యాంకనం,పరమాణు డాకింగ్ పై ఆయన అధ్యయనం చేసి,సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ అసాధారణ పరిశోధన, ఔషధ రసాయన శాస్త్ర రంగానికి గణనీయమైన కృషిని సూచిస్తోందన్నా రు. చర్య యొక్క సంభావ్య విధానాలను మరింత అర్థం చేసుకోవడానికి,సిలికో మాలిక్యులర్ డాకింగ్ అధ్యయనాలు డాక్టర్ అఫ్రోజ్ పరిశోధన నిర్వహించినట్టు తెలిపారు. ఇది సంశ్లేషణ చేయబడిన ఉత్పన్నాలు, వివిధ లక్ష్య ప్రోటీన్ల మధ్య బలమైన బైండింగ్ అనుబంధాలను వెల్లడించిందన్నారు. అదనంగా అడ్మిట్ ప్రొఫైలింగ్ ఈ సమ్మేళనాలు లిప్సిక్స్ యొక్క ఐదు నియమాలకు కట్టుబడి ఉన్నాయని నిర్ధారించిన ట్టు తెలిపారు. ఇది ఆశాజనమైన ఫార్మకోకైనటిక్ లక్షణాలు,ఔషధ సారూప్యతను సూచిస్తోందన్నా రు. ఈ పరిశోధన ఫలితాలు ఈ సమ్మేళనాల చికిత్సా అనువర్తనాలలో, ముఖ్యంగా క్యాన్సర్, మల్టీడ్రగ్ రెసిస్టెంట్ (ఎండీఆర్) బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ల చికిత్సలో భవిష్యత్తులో అన్వేషణకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. మరింత ప్రభావవంతమైన, లక్ష్య చికిత్సలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో ఉన్న ఔషధ రసాయన శాస్త్రవేత్తలకు ఇది విలువైన అంతర్దృష్టులను అందిస్తుం దన్నారు.డాక్టర్ అఫ్రోజ్ సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరణ్ దాస్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు. డాక్టర్ అఫ్రోజ్ విజయం, విద్యా నైపుణ్యం, అత్యాధునిక పరిశోధన, సామాజిక ప్రభావం పట్ల గీతం యొక్క శాశ్వత నిబద్ధతకు ఒక ఉదాహరణగా నిలుస్తుందని తెలిపారు.

### కన్నె పాట హృదయాలను తాకేసింది సంగీత ప్రేమికుల నుంచి విశేష స్పందన




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : విన్నవాళ్ల గుండెల్లో ముద్ర వేసిన గాత్రం మనసును కదిలించే స్వర మంత్రం అచ్చంగా ఇలాంటి ఓ మధుర గీతంతో సంగీత ప్రియులను మరోసారి మంత్రముగ్ధులను చేశారు ప్రముఖ గాయకుడు సిద్ శ్రీరామ్. ఆయన స్వయంగా స్వరపరచి, ఆలపించిన తాజా గీతం కన్నె ఈనెల 6వ తేదీన వార్నర్ మ్యూజిక్ ద్వారా విడుదలై సంగీత వర్గాల్లో విపరీతంగా ఆకర్షిస్తోంది. ప్రేమలోని ఊహించని భావో ద్వేగా లను వ్యక్తీకరించేలా ఉన్న ఈ పాట తెలుగు, తమిళ భాషల్లో వెలువడింది. తమి ళంలో వివేక్, తెలుగులో కిట్టు విస్సాప్రగడ సాహిత్యం అందించగా సంగీత సమృద్ధిగా, హృదయాన్ని తాకేలా ఈ గీతం రూపొందింది. ఇది ప్రేమలో ముని గిపోయిన ప్రతివాడి భావాలకు ప్రతిరూపం అని సిద్ శ్రీరామ్ పేర్కొన్నారు. ఇది నా హృదయానికి అత్యంత దగ్గరగా ఉండే పాట అని, వార్నర్ మ్యూజిక్‌తో తన సహకారంలో ఇది రెండవది అని వెల్లడించారు. ఇప్పటికే శివనార్ అనే భక్తిగీతంతో శ్రోతల మనసును గెలుచుకున్న ఆయన, ఇప్పుడు కన్నె తో ప్రేమగీతాల శ్రేణిలో మరో ముద్ర వేసారు. సిద్ శ్రీరామ్ పాడిన అనేక పాటలు తెలుగు, తమిళ, హిందీ భాషల్లో భారీ విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా శ్రీవల్లి, కుంకుమాలా , అదియే, కన్నానా కన్నే వంటి పాటలతో ఆయన సంగీత ప్రియుల గుండెల్లో నిలిచిపోయారు. అంతేకాదు 2024లో ప్రఖ్యాత కోచెల్లా మ్యూజిక్ ఫెస్టివల్‌లో ప్రదర్శన ఇచ్చిన తొలి దక్షిణ భారత గాయకుడిగా రికార్డు సృష్టించారు. 2025లో సిద్ శ్రీరామ్ నుంచి మరిన్ని గీతాలు విడుదలయ్యే అవకాశముంది. సంగీతంతో భావాలను పలికించే గాత్రం మరోసారి మాయ చేయడానికి సిద్ధంగా ఉంది.

# ఘనంగా...విజయ దివాస్



కాప్రా, మేజర్ న్యూస్:చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం సందర్భంగా సోమవారం మీర్పేట్ హెచ్. బి కాలనీ కృష్ణ నగర్ లో విజయ దివాస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు వి.సందీప్ యాదవ్ మాట్లాడుతూ...చత్రపతి శివాజీ మహారాజ్ హిందూ ధర్మాన్ని, హిం దూ సంస్కృతిని , సమాజాన్ని పరిరక్షించిన వారిలో అగ్రగణ్యుడు అని కొని యా డారు. చత్రపతి శివాజీ మహారాజ్ పట్టాభిషేకం సందర్భంగా ప్రతి యేటా విజ య దివాస్ కార్యక్రమం నిర్వహిస్తుంటా మన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎనుముల మహేష్ కుమార్, కర్ల భాస్కర్ రెడ్డి, గోపాల్ చారి, సంఘ నాయకులు రాజేష్,రవీందర్, శ్రీనివాస్, అజయ్, హిందూబంధువులు పాల్గొన్నారు.

# కుల మతాలను కించపరుస్తూ వ్యాపారమా?

**-గతంలో అదే పొరపాటు బితాజాగా ఇప్పుడు కన్నప్ప సినిమాలో మరో సన్నివేశం -చట్టాలను ఉల్లంఘిస్తే చూస్తూ ఊరుకునేది లేదు**

**-మంచు కుటుంబానికి హెచ్చరిక -బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : చట్టాలను ఉల్లంఘిస్తే సహించేది లేదని, వారి పట్ల కఠిన వైఖరి తో వ్యవహరించాల్సి వస్తుందని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు హెచ్చరించారు. సోమవారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ కులాల పేరుతో కించపరిస్తే ఊరుకోమని ఆగ్రహ వ్యక్తం చేశారు. మంచు మోహన్ బాబు కుటుంబం బ్రాహ్మణ జాతి పై పగబట్టింది అనే బాధ బ్రాహ్మణులలో నెలకొని ఉందని శ్రీనివాస్ రావు అన్నారు. గతంలో "దేనికైనా రెడీ" అనే సినిమాలో బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు చిత్రించడమే కాకుండా బ్రాహ్మణులపై భౌతిక దాడులకు పాల్పడిన సంఘటనలు తెలిసిందే . సంబంధిత బ్రాహ్మణులను ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించిన సంఘటనలు జరిగాయని, తాజాగా కన్నప్ప అనే సినిమాలో పిలక,గిలక, అనే రెండు పాత్రలను రూపొందించి చిత్రించి బ్రాహ్మణులను కించపరిచారని అన్నారు. అసలు విషయం ఏమిటంటే మంచు మోహన్ బాబు కుటుంబం చట్టాలను ఉల్లంఘించిందని, "కన్నప్ప" సినిమాపై కోర్టులో కేసు ఉండగానే ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించడం చట్టాలను ఉల్లంఘించడం కాదా? అని ప్రశ్నించారు. ఇటీవల వృత్తిపరంగా బ్రాహ్మణులనే కాదు ఏ కులం వారినైనా కించపరిచే విధంగా సన్నివేశాలను చిత్రీకరించడం ఫ్యాషన్ గా మారిందన్నారు. తక్షణమే మోహన్ బాబు కుటుంబం యావత్ మానవజాతికి క్షమాపణ చెప్పి "కన్నప్ప" సినిమాలో ఉన్న పిలక,గిలక, సన్నివేశాలను తొలగించాలని శ్రీనివాసరావు కోరారు. ఇందుకోసం న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మానవులుగా జన్మించిన మనం, మానవత్వంతో వ్యవహరించాలని, సమాజంలో కులాలు, మతాలు వేరైనా దేవుడు ఒక్కడే అనే, నానుడిని మంచు కుటుంబం గుర్తుపెట్టుకుంటే మంచిదని శ్రీనివాసరావు హిత బోధ చేశారు.

# సర్వియర్ ఇండియా 'ఐవోసిడెనిబ్' (టిబ్సోవో) పరిచయం

**భారతదేశంలో, అరుదైన ఐ డి హెచ్ ఐ -మ్యుటేటెడ్ చోలాంగియోకార్సినోమా కోసం ఆంకాలజీలో ఫస్ట్-ఇన్-క్లాస్ టార్గెటెడ్ థెరపీ**

హైదరాబాద్, మేజర్ న్యూస్ : ప్రముఖ ఫ్రెంచ్ ఫార్మాస్యూటికల్ సర్వియర్ గ్రూప్ అనుబంధ సంస్థ సర్వియర్ ఇండియా, ప్రారంభించినట్లు ప్రకటించిందిఐవోసిడెనిబ్ (టిబ్సోవో),అక్యూట్ మైలోయిడ్ లుకేమియా చోలాంగియోకార్సినోమా ఉన్న క్యాన్సర్ రోగుల నిర్వహణలో, ఐసోసిట్రేట్ డీహైడ్రోజినేస్-1 మ్యుటేషన్తో ఆమోదించబడిన ఓరల్ టార్గెటెడ్ థెరపీ. ఈ మందుల దిగుమతి, అమ్మకం మరియు పంపిణీ కోసం సెంట్రల్ డ్రగ్స్ స్టాండర్డ్ కంట్రోల్ ఆర్గనైజేషన్ నుండి సర్వియర్ ఇండియా మే 14, 2025న ఆమోదం పొందింది. భారతదేశంలో అరుదైన మరియు చికిత్స చేయడానికి కష్టతరమైన క్యాన్సర్ల నిర్వహణలో ఈ ప్రకటన గణనీయమైన పురోగతిని సూచిస్తుంది, ఇది ఒక క్లిష్టమైన తీర్చబడని వైద్య అవసరాన్ని తీరుస్తుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆరేలియన్ బ్రెటన్ మేనేజింగ్ డైరెక్టర్, సర్వియర్ ఇండియా"అత్యంత అవసరమైన రోగులకు వినూత్నమైన, ఖచ్చితమైన మందులను అందించడం ద్వారా ఆంకాలజీ సంరక్షణను ముందుకు తీసుకెళ్లడం మా దృష్టి. యాక్సెస్కు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా మరియుపని చేయడంరోగులకు చికిత్సా ఎంపికలను అందుబాటులోకి తీసుకురావడానికి, దేశవ్యాప్తంగా క్యాన్సర్ సంరక్షణలో కీలకమైన అంతరాలను తగ్గించడానికి మేము అంకితభావంతో ఉన్నాము. లక్ష్యంగా చేసుకున్న చికిత్సా ఎంపికలతో ఆరోగ్య సంరక్షణ ప్రదాతలకు మద్దతు ఇవ్వడం మరియు చివరికి భారతదేశం అంతటా రోగుల మనుగడ ఫలితాలు మరియు జీవన నాణ్యతను మెరుగుపరచడం అనే మా లక్ష్యంలో ఈ ప్రారంభం ఒక ముఖ్యమైన ముందడుగు. "ఈ చికిత్స ఏ ఎం ఎల్ మరియు చోలాంగియోకార్సినోమా చికిత్సలో ఒక ముఖ్యమైన చికిత్సా ఎంపికను సూచిస్తుంది. ఆరోగ్య సంరక్షణ నిపుణుల కోసం, ఈ ప్రెసిషన్ థెరపీ సాంప్రదాయ చికిత్సలు పరిమిత విజయాన్ని సాధించిన రోగి ఫలితాలను మెరుగుపరచగల కొత్త, ప్రభావవంతమైన ఎంపికను అందిస్తుంది. డాక్టర్ ప్రణవ్ సోపోరి, మెడికల్ అండ్ పేషెంట్ అఫైర్స్ డైరెక్టర్, సర్వియర్ ఇండియా చికిత్స ప్రాప్తి యొక్క ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ, డాక్టర్ ప్రణవ్ సోపోరి, మెడికల్ అండ్ పేషెంట్ అఫైర్స్ డైరెక్టర్, సర్వియర్ ఇండియా కమర్షియల్ డైరెక్టర్ ప్రతిమా త్రిపాఠి మాట్లాడుతూ "భారతదేశం అంతటా రోగులకు చికిత్స అందుబాటులో ఉండేలా సరసమైన ధరకు ఉండేలా చూసుకోవడమే మా ప్రధాన ప్రాధాన్యత. అడ్డంకులను తొలగించడానికి మరియు ఈ ముఖ్యమైన చికిత్సకు సకాలంలో ప్రాప్యతను సులభతరం చేయడానికి మేము ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు, రోగి న్యాయవాద సమూహాలు విధాన రూపకర్తలతో చురుకుగా సహకరిస్తున్నామన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడాలి : కొమ్ము నర్సింగరావు



కాప్రా, మేజర్ న్యూస్:కాప్రా మండల రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడాలనిబీజేపీ రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రచార కన్వీనర్ కొమ్ము నర్సింగరావు కోరారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఆయన, అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వ భూములను కాపాడటంతో పాటు,గుర్తించిన ప్రభుత్వ స్థలాలకు సూచిక బోర్డు ఏర్పాటు చేసి ఫెన్సింగ్ వేసి, ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. ఆ స్థలాలను ప్రభుత్వం,ప్రజాప్రయోజనార్థం కొరకు ఉపయో గించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు ఎం. లక్ష్మణ్ గౌడ్, డి.నాదం, ఎం. గణేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వినతుల వెల్లువ

**★ మధుయాష్కి గౌడ్ ను సమస్యలు పరిష్కరించాలని కోరిన కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు**

**★ అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించన**

హయత్ నగర్, మేజర్ న్యూస్: టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ కి పలు కాలనీలో నుంచి వినతుల వెల్లువ వచ్చింది. హయత్ నగర్ టీ- నగర్ కాలనీలోని వారి నివాసానికి సోమవారం భారీగా పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు వచ్చి కలిశారు. వారి కాలనీలలో నెలకొన్న సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సమస్యలను వివరించారు. స్పందించిన మధుయాష్కి గౌడ్ కాలనీలవారీగా సమస్యలపై ఒక్కొక్కటిగా అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. కాగా కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ నూతన చైర్మన్గా ఎన్నికైన ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలతో కలిసి మధుయాష్కీని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయనను మధుయాష్కీ సన్మానించి అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, డివిజన్ల అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుద్దా సత్యనారాయణ తదితరులు కలిశారు.

**PUBLIC NOTICE**

This is to inform the public that ARVY CINEMAS and **PURIMETLA THIMMAPPA NAIDU** have jointly produced a film titled "ARI (MY NAME IS NOBODY)," directed by V. Jayashankarr, featuring Anasuya Bharadwaj, Sai Kumar, Vinod Varma, Surya, Subhalekha Sudhakar, Harsha, Srikanth Iyengar. **PURIMETLA THIMMAPPA NAIDU** holds the exclusive worldwide rights to distribute, exhibit and exploit the film "ARI (MY NAME IS NOBODY)" across all platforms, including OTT, Satellite, Television, Cable Television, Dubbing, and Theatrical rights. (1) Any individual or entity, other than PURIMETLA THIMMAPPA NAIDU, who has released, sold, distributed, exhibited, exploited or is attempting to release, distribute, exhibit, exploit, sell the film "ARI (MY NAME IS NOBODY)" along with those involved, will be in direct violation of PURIMETLA THIMMAPPA NAIDU's exclusive rights and shall be held fully liable for legal, civil, and criminal action, as deemed appropriate by law. (2) Any individual or entity, other than **PURIMETLA THIMMAPPA NAIDU**, who has released, sold, distributed, exhibited, exploited or is attempting to release, distribute, exhibit, exploit, sell the film "ARI (MY NAME IS NOBODY)" along with those involved, will be in direct violation of PURIMETLA THIMMAPPA NAIDU's exclusive rights and shall be held fully responsible and liable for PURIMETLA THIMMAPPA NAIDU's full investment and potential profits of Rs **25,00,00,000** (Rupees Twenty Five Crore). All rights are strictly reserved by **PURIMETLA THIMMAPPA NAIDU.**

**Date: 09-06-2025**
**Place: Hyderabad**

**Sd/- M SRINIVASA SWARUP**
**Advocate**
VillaNo.74, Vessella Meadows
Opp: Taramati Baradari
Ibrahimbagh-500031, Hyderabad

# ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి కార్పొరేట్,ప్రైవేటు పాఠశాలల్లో విద్యా వ్యాపారాన్ని అరికట్టేలా ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలనీ పీ.డీ.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొడపంగి నాగరాజు లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం హైదరాబాద్ విద్యానగర్ మార్క్స్ భవన్ లో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వం విద్యాసంస్థలలో సమస్యలు పరిష్కరించి వసతులు కల్పించాల్సిన ప్రభుత్వం మూడువేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలల మూసివేతకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వం తీవ్రంగా విఫలం చెందుతుందని ఆరోపించారు. చట్టం ప్రకారం 25% ఉచిత అడ్మిషన్లు ఇవ్వాలని ఉన్నప్పటికినీ ఏ ఒక్క పాఠశాలలో అమలుకావడం లేదన్నారు.విద్యా వ్యాపారానికి పాల్పడుతున్న శ్రీచైతన్య,నారాయణ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థలను రద్దు చేయకుండా విచ్చలవిడిగా అనుమతులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. మరోపక్క ఇంజనీరింగ్ కళాశాలలు వేలాది రూపాయలను డొనేషన్ల రూపంలో వసూలు చేస్తున్నాయని దీన్ని అరికట్టాలని, విద్యాశాఖకు తక్షణమే మంత్రిని నియమించి,ఖాళీగా ఉన్న విద్యాశాఖ అధికారుల పోస్టులను భర్తీ చేసి విద్యాభివృద్ధికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు జాతీయ నాయకుడు పి.మహేష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బోనగిరి మధు,జె.రాజేశ్వర్,మందనవీన్,సంతోష్.సహాయ కార్యదర్శిలు గౌతం కుమార్,జీ.మస్తాన్,డి. ప్రణయ్, గుర్రం అజయ్, కోశాధికారి రానా ప్రతాప్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదారవు నాగరాజు,మర్రి మహేష్,సింహాద్రి, కార్తీక్,రాజేష్,గణేష్,జీ.గౌతం,మునగాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# శిక్షణ పూర్తి చేసుకున్న అసంఘటిత కార్మికులకు ధృవీకరణ పత్రాలు అందజేసిన న్యాక్



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎన్ ఏ సి(న్యాక్ )అధికారులచే అసంఘటిత రంగ కార్మికులకు వృాఎత్తి నైపుణ్యతలో ఒకరోజు శిక్షణ ఇచ్చి సోమవారం ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. ఎలక్ట్రికల్ విభాగంలో ఒకరోజు ట్రైనింగ్ లో భాగంగా వారికి మెలుకు వ లు నేర్పించారు. రంగారెడ్డి జిల్లా ఏడి అంజయ్య,, సివిల్ ఇన్స్ట్రక్చర్ పుష్పాంజలి , ఎలక్ట్రికల్ సీనియర్ డెమోన్ స్టేటర్ ప్రభాకర్ లు వృాఎత్తి నైపుణ్యం లో మెలకువల తరగతులను నిర్వహించారు. శిక్షణ తరగతులలో రాష్ట్ర కార్మిక సంఘం అధ్యక్షులు ఎన్ సెల్వా చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారికి సలహాలు సూచనలు ఇస్తూ రానున్న రోజుల్లో క్రమశిక్షణతో పాటు వారు ఎంచుకున్న వృాఎత్తి రంగాలలో మెలకువలతో పనిచేసి సమాజంలో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.

## మరో మారు మానవత్వం చాటుకున్న మాజీ ఎమ్మెల్యే 'మైనంపల్లి హన్మంతరావు'

### మృతుడు నాగరాజు కుటుంబానికి రూ 5 లక్షల ఆర్థిక సహాయం అందజేత



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సేవా సంస్థ ద్వారా పేదలకు, ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటూ నిరంతరం సామాజిక సేవలందిస్తున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ మైనంపల్లి హన్మంత రావు మరో మారు తన మానవత్వాన్ని చాటుకున్నారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ, వైద్య చికిత్స పొందుతూ మరణించిన జిహెచ్ఎంసి మల్కాజిగిరి సర్కిల్ శానిటరీ ఇన్స్పెక్టర్ నాగరాజు కుటుంబానికి మైనంపల్లి హన్మంత రావు అండగా నిలిచారు. తన సొంతంగా డ 5 లక్షలు రూపాయలను సోమవారం నాగ రాజు కుటుంబానికి అందజేశారు. మైనంపల్లి ఆదేశాలు మేరకు కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి నియోజకవర్గం నాయకులు, మృాఎతుడు నాగ రాజు నివాసానికి వెళ్ళి 5 లక్షల నగదును వారి కుటుంబానికి అందజేశారు. గతంలో ఇచ్చిన మాట ప్రకారం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తమ ఇంటికే ఐదు లక్షలు ఆర్థిక సాయం అందజేయడం పట్ల నాగరాజు కుటుంబీకులు కృాఎతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... మృాఎతుడి కుటుంబానికి ఎల్లవేళలా హన్మంతన్నఅన్ని విధాలుగా అండగా ఉంటారని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ప్రేమ్ కుమార్, రాజ్ జితేంద్ర నాథ్, పిసిసి డెలిగేట్ ఆర్.చంద్రశేఖర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి, అల్వాల్ ఏబ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, మల్కాజిగిరి బి బ్లాక్ అధ్యక్షుడు టి.వెంకటేష్ యాదవ్,బీ బ్లాక్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి కే శ్రీనివాస్, నాయ కులు జీ.కృాఎష్ణగౌడ్, సురేందర్ రెడ్డి, మల్లికార్జు న్, శ్రీశైలం, బాబు, కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## నల్లాలకు బిగించిన మోటర్లు సీజ్ చేసిన వాటర్ బోర్డ్ విజిలెన్స్ అధికారులు

సీతాఫలమండి, మేజర్ న్యూస్: అక్రమంగా నల్లాలకు మోటర్లు బిగించి నీటిని వాడుకుంటే జరిమానాతో పాటు కేసులు నమోదు చేస్తామని వాటర్ బోర్డు విజిలెన్స్ అధికారులు స్పష్టం చేశారు. వాటర్ బోర్డు విజిలెన్స్ డి.ఎస్.పి. జ్ఞానేందర్ రెడ్డి, ఇన్స్పెక్టర్ ఆర్. సురేష్ ఆదేశాల మేరకు సందీప్ రెడ్డి వారి టీంతో సోమవారం సికింద్రాబాద్ సీతాఫలమండి డివిజన్‌లో నీటి సరఫరా సమయంలో తనిఖీలు నిర్వహించారు. శ్రీనివాస్ నగర్ కాలనీలో నల్లా పైపు లైనుకు నేరుగా మోటార్లు బిగించి నీటిని అక్రమంగా తోడుతున్న వినియోగదారులను గుర్తించి 6 మోటర్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులు తమ నల్లాలకు మోటార్లు బిగించి పట్టుబడిటే, వారిపై వాటర్ బోర్డు నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి జరిమాన విధిస్తామని తెలిపారు. ఈ తనిఖీలు ఇలానే కొనసాగుతాయని స్పష్టం చేశారు.

# బిసిలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

## బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః రాష్ట్రంలో బిసి ఓట్ల ద్వారా గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ బిసి జనాభా దామాషా ప్రకారం 9 మంత్రి పదవులు ఇవ్వకుండా మూడు మంత్రి పదవులు ఇచ్చి మరోసారి కాంగ్రెస్ పార్టీ బిసిలను మోసం చేసిందని బిసి జన చైతన్య వేదిక జాతీయ అధ్యక్షుడు డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో బిసిలకు ఇస్తానన్న హామీలను నేటి వరకు ఒకటి కూడా అమలు చేయకుండా నిర్వీర్యం చేసిందన్నారు. రాష్ట్రంలో బిసిలకు మూడు మంత్రి పదవులు మాత్రమే ఇవ్వడం బిసి దురదృష్టం అన్నారు. బిసిల పట్ల కాంగ్రెస్ పార్టీకి మొదటి నుంచి కపట ప్రేమ ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి బిసిలు కనిపించకపోవడం భాదాకరమన్నారు. బిసి జనాభా ప్రకారం రాష్ట్ర మంత్రి వర్గంలో బిసిలకు 9 మంత్రి పదవులు ఉండాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ముగ్గురు బిసిలకు మంత్రి పదవులు ఇచ్చి చేతులు దులుపుకుందని పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలు కాంగ్రెస్ పార్టీకి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని డాక్టర్ దాసరి అజయ్‌కుమార్ యాదవ్ పిలుపునిచ్చారు.

## డాలర్ ఇండస్ట్రీస్ నుంచి స్టైలిష్ రెయిన్‌గార్డ్ కలెక్షన్



బంజారాహిల్స్, మేజర్ న్యూస్ : డాలర్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ తమ డాలర్ ప్రొటెక్ట్ శ్రేణిలో రెయిన్‌గార్డ్ కలెక్షన్‌ను విడుదల చేసింది. వర్షాకాలంలో స్టైల్‌తో పాటు రక్షణ అందించే ఈ కలెక్షన్‌లో స్మార్ట్ ట్రెంచ్ కోట్స్, తేలికైన పొంచోలు, ప్యాంట్, షర్ట్‌లు ఉన్నాయి. పురుషులు, మహిళలు, పిల్లలకు అనువైన ఈ దుస్తులు రూ.199 నుంచి రూ.1599 వరకు దేశవ్యాప్తంగా రిటైల్ స్టోర్లు, ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లలో అందుబాటులో ఉన్నాయి. మన్నిక, సౌకర్యం, ఫ్యాషన్‌ను మేళవించిన ఈ కలెక్షన్ వర్షాకాల వార్డ్రోబ్‌కు అద్భుత ఎంపిక అని మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ కుమార్ గుప్తా తెలిపారు.

## ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా అనాధలకు మదర్ థెరిస్సా చారిటబుల్ సొసైటీ అన్నదానం

వనస్థలిపురం,మేజర్ న్యూస్ః ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో మదర్ ల్యాంప్‌లో మానసిక వికలాంగులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ చేపూరి శంకర్ మాట్లాడుతూ సమాజ హితం ప్రతి ఒక్కరు బాధ్యతగా స్వీకరించాలని ఆకాంక్షించారు. సమాజంలోని పేదలు, అనాధలను ఆదుకోవడం కోసం పెద్దలు, సామాజిక వేత్తలు, వ్యాపార, ఉద్యోగస్తులు తమ వంతు బాద్యతగా కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో దాతలు కర్నాటి స్వామి, కర్నాటి కావ్య, యోగిత మదర్‌ల్యాం ప్ ఇన్‌చార్జ్ మమత, సదీప్ తదితరులు పాల్గొన్నారు.



## అపోలో క్రెడిల్ చిల్డ్రన్ హాస్పిటల్ భారీ విస్తరణ ప్రణాళిక

బంజారాహిల్స్, మేజర్ న్యూస్ : అపోలో క్రెడిల్ చిల్డ్రన్ హాస్పిటల్ రాబోయే ఐదేళ్లలో ముంబై, హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా ఏడెనిమిది కొత్త వైద్య కేంద్రాలను ప్రారంభించనుంది. ప్రసూతి, పిల్లల వైద్యంలో అగ్రగామిగా ఉన్న ఈ సంస్థ, రెండు లక్షల ప్రసవాలు, క్లిష్ట కేసులను విజయవంతంగా నిర్వహించి, ప్రపంచ స్థాయి సేవలను అందిస్తోంది. బెంగళూరు ఎలక్ట్రానిక్ సిటీలో ఇటీవల ప్రారంభమైన అత్యాధునిక కేంద్రం దీనికి నిదర్శనం. మొబైల్ యాప్, లక్షణాల చెక్ మాడ్యూల్‌తో సాంకేతికతను సమర్థంగా వినియోగిస్తూ, మహిళలు, పిల్లలకు సమగ్ర సంరక్షణ అందిస్తోంది.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

### కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :దీర్ఘకాలికంగా పెండింగ్ లోఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పిఏసిఎస్) ఉద్యోగుల సమస్యలను ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. హైదరాబాద్, నారాయణగూడ, ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల సంఘం రాష్ట్ర స్థాయి సమావేశం ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఏ. శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి అద్దంకి దయాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సంఘం గౌరవ అధ్యక్షులు ,వై, నాగన్న గౌడ్, ఐ.ఎన్.టి.యు.సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.డి. చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ యాదవ్, రాష్ట్ర నేతలు అనంతుల నరసయ్య, భాస్కర్ రెడ్డి ,మల్లారెడ్డి, సురేష్ తదితరులు వేదికపై ఆసీనులైనారు. ఈ సందర్బంగా అద్దంకి దయాకర్ మాట్లాడుతూ .. సమ్మిళిత ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం లక్ష్యంగా ఏర్పాటైన పిఏసిఎస్ లో ఉద్యోగులు రైతులతో చాల దగ్గరి సంబంధాన్ని కలిగివుంటారని, రైతు సంఘాలను క్రెడిట్, ఇన్‌పుట్‌లు, మార్కెట్ మరియు విలువ జోడింపులకు దగ్గరగా తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషిస్తారని గుర్తు చేసారు. రైతులకు మరియు గ్రామీణ వ్యవసాయ వర్గాలకు క్రెడిట్ మరియు ఆర్థిక సేవలతో పాటు బహుళ సేవలను అందిస్తూ అభివృద్ధికి దోహదపడుతున్న పిఏసిఎస్ ఉద్యోగులు తమ సమస్యలు పరిస్కారం కాక గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. అన్నివర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడివుందని, పిఏసిఎస్ ఉద్యోగుల సమస్యలను తప్పకుండ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో పరిష్కారానికి కృషి చేస్తానని అద్దంకి దయాకర్ హామీ ఇచ్చారు. వై. నాగన్న గౌడ్ మాట్లాడుతూ పిఏసిఎస్ ఉద్యోగులకు ప్రతినెలా 5న డిసిసిబి బ్యాంకు ద్వారా జీతభత్యాలు చెల్లించాలని, గ్రాట్యుటీ 2 లక్షల రూపాయలు కాకుండా రిటైర్మెంట్ బెనిఫిట్స్ డిసిసిబి ఉద్యోగుల మాదిరిగా ఇవ్వాలని అలాగే పెండింగ్ లోఉన్న పి.ఆర్.సి తక్షణమే అమలు చేయాలనీ కోరారు. ఏ. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలతో సంబంధం లేకుండా స్థానిక జిల్లాలోనే బదిలీలు చేయాలనీ, ప్రత్యేక నిధులను కేటాయించి డిసిసిబి ద్వారా భవిష్యనిధి చెల్లించి, ఆరోగ్య కార్డులు కూడా ఇవ్వాలని, 2019 సంవత్సరం తరువాత సంఘంలో చేరిన ప్రతి ఉద్యోగికి జి.ఓ. నెంబర్ 44ను అమలు చేయాలనీ, 25% బ్యాంకు నియామకాల్లో ఎలాంటి పరీక్షలు లేకుండా సీనియారిటీ ఆధారంగా పిఏసిఎస్ ఉద్యోగులను ఎంపిక చేసి బ్యాంకుల్లో తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు.

## పేదల వైద్య సేవలకు సహకారం

### –ఎమ్మెల్యే పద్మారావు గౌడ్





సీతాఫలమండి, మేజర్ న్యూస్: సికింద్రాబాద్ నియోజవర్గానికి అనిల్ కుమార్, రాజేశ్వరిలు అనారోగ్యంతో సతమతమవుతున్న దశలో సమాచారం అందుకున్న స్థానిక శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ వారికి రూ. నాలుగున్నర లక్షల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి.) పత్రాలను సీతాఫలమండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరుపేదలకు నాణ్యమైన వైద్యం భారంగా మారిన దశలో వైద్య సేవలను పొందేందుకు తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామని పద్మారావు గౌడ్ అన్నారు. ప్రజలు అత్యవసర సందర్భాల్లో సీతాఫలమండిలోని తమ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- జవహర్ నగర్ కమిషనర్ ఎన్ వసంత
- తడి చెత్త పొడి చెత్తపై అవగహన






జవహర్‌నగర్, మేజర్‌న్యూస్ః ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ ఎన్ వసంత అన్నారు. 100 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా సోమవారం కార్పోరేషన్‌లో తడి పొడి చెత్తను వేరు చేయుట, జంతు జనన నియంత్రణపై ప్రజలకు అవగహన కల్పించారు. అనంతరం మహిళా సంఘాల ప్రతినిధులకు బ్యాంకు లింకేజ్‌లను అందించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ...గృహ యజమానులు ఇంటి నుంచి తడి పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య వాహనాల కార్మికులకు అందివ్వాలన్నారు. వర్ష కాలం సమీపిస్తున్నందున ప్రజలు అనారోగ్యా భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని మురికి నీరు నిల్వకుండా , నీరు నిల్వ ఉన్న కుండీలను, కూలర్లలో నీటిని తొలగించాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మేనేజర్ నాగేష్‌బాబు, ఆర్ఓ వెంకటేశం, జూనియర్ అసిస్టెంట్ కృష్ణప్ప, క్రిష్ణారెడ్డి, ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ సందీప్, మెంఫా సీఓ భార్గవి, మహిళా నాయకురాళ్లు శోభారెడ్డి, భారతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 22 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



కాప్రా, మేజర్ న్యూస్: పేదింటి ఆడబిడ్డ పెళ్లి సమయాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తరుపున అందచేస్తున్న కానుక 'కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు' అని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ అన్నారు. సోమవారం ఆమె, కాప్రా మండల ఎంఆర్ఓ సుచరిత తో కలిసి చర్లపల్లి డివిజన్ కు చెందిన 22 మంది లబ్ధిదారు లకు మంజూరైన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

## ప్రభుత్వ కళాశాలలను సందర్శించిన మాధవరం కాంతారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలను సోమవారం భారతీయ జనతా పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ మాధవరం కాంతారావు సందర్శించారు. కార్యక్రమంలో భాగంగా కళాశాలలో విద్యార్థులకు అందుతున్న మెరుగైన విద్యా విధానాన్ని అడ్మిషన్ల ప్రక్రియను సంబంధిత ప్రధానోపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాంతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమానికి అధిక ప్రాదాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థల నుంచి ప్రభుత్వ విద్యా సంస్థలకు విద్యార్థుల వలసలు పెరుగేలా నూతన సంస్కరణలు అమలు చేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన మెరుగైన విద్యను అందించేందుకు ఏఐ ఆధారిత డిజిటల్ విద్యాబోధన అమలు చేయాలని కోరారు . అదేవిధంగా విద్యార్థులకు మరుగుదొడ్లు, ఆటస్థలంతో పాటు లైబ్రరీ వ్యవస్థను మెరుగు పరచాలని ఈ సందర్భంగా కాంతారావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వినోద్ కుమార్ గౌడ్, భగవంత్ రెడ్డి, గోపి, సూరిబాబు, వెంకటరమణ, జగదీష్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సరూర్‌నగర్ చెరువులో గుర్రపు డెక్క తొలగింపు



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సరూర్ నగర్ చెరువు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత గా గుర్తించి చెత్త వేసే వారిపట్ల ఘటితంగా వ్యవహరించాలని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సరూర్నగర్, ఎల్బీనగర్ జోన్లకు సంబంధించిన ఎంటమాలజీ సిబ్బందితో మూడు రోజులపాటు చెరువులో వేసిన చెత్త గుర్రపు డెక్కను తొలగించనున్నట్లు తెలిపారు. చెరువు చుట్టుప్రక్కల ఎవరు చెత్తను వేయకుండా ఎవరికి వారు బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా తపోవన్ కాలనీ, గ్రీన్ పార్క్ కాలనీ, సింగరేణి కాలనీ వాసులతో పాటు గ్రీన్ పార్క్ కాలనీ నుండి చెరువు వెంట వెళ్లే దారిలో ఎవరు వాకింగ్ ట్రాక్ వెంట చెత్తను వేయొద్దని కోరారు.చెత్తను వేయడం వల్ల ఆ ప్రాంతవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. చేయి చేయి కలిపినప్పుడే ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏంటమలజీ ఎస్ ఈ మాధవరెడ్డి ,సరూర్నగర్ ఏ ఈ రాంబాబు, ఎల్బీనగర్ ఏఈ మనీ, సిబ్బంది అర్జున్, షాన్ ,యాదయ్య, శంకర్, అప్పు రుక్కయ్య తో పాటు 50 మంది ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

# హైదరాబాద్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్‌వార్షిక అవార్డులు

## ఆత్మనిర్భర భారత్ స్ఫూర్తిని ప్రదర్శిస్తోందని రిటైర్డ్ కమడోర్ మాధవరావు ప్రశంస, అపార ప్రతిభ,నాయకత్వ లక్షణాలు, జాతి నిర్మాణాలకు పురస్కారాలు




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: దేశంలో క్షిపణుల తయారీలో పేరెన్నిక గన్న భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) ఆత్మనిర్భర భారత్ స్ఫూర్తిని ప్రదర్శిస్తోందని రిటైర్డ్ కమడోర్ మాధవరావు ప్రశంసించారు. ఆదివారం హైదరాబాద్ హోటల్ మారిగోల్డ్ వేదికగా నిర్వహించిన ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమనికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు.మేనేజ్మెం ట్, సృా ఎజనాత్మకత,డిఫెన్స్, ఆంత్రప్రెన్యూర్ షిప్ లాంటి రంగాల్లో అపారమైన సేవలు అందించినం దుకు పలువురు అసాధారణ వ్యక్తులు, సంస్థలను హైదరాబాద్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (హెచ్ఎంఏ)తన వార్షిక అవార్డుల కార్యక్రమంలో సత్కరించింది.ఆయన 1965, 1971లలో జరిగిన భారత్-పాక్ యుద్ధాల్లో పాల్గొన్నారు.ఇప్పుడు ఆయనకు 83 ఏళ్ల వయసు. స్వస్తవ క్యాన్సర్ కేర్ సంస్థ వ్యవస్థాపక కార్యదర్శి డాక్టర్ వాసుదేవ్ చతుర్వేదికి ప్రతిష్ఠాత్మ కమైన బెస్ట్ మేనేజర్ ఆఫ్ ద ఇయర్ అవార్డు అందించారు. ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లో ఐదు దశాబ్దాల అనుభవం ఉన్న డాక్టర్ చతుర్వేది బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో కార్పొరేట్ వ్యవహారాలు, వ్యూహాత్మక భాగస్వామ్యాల వైస్ ప్రెసిడెంట్, కిమ్స్ ఆస్పత్రిలో వైస్ ప్రెసిడెంట్ గా పనిచేశారు. 2017 లో స్వాస్తవ క్యాన్సర్ కేర్ అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. ఫిన్టెక్ కంపెనీ లలో ఒకటైన జాగిల్ వ్యవస్థాపకుడు, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ రాజ్ పి.నారాయణం కు ఆంత్రప్రెన్యూర్ ఆఫ్ ద ఇయర్ 2024-25అవార్డు అందించడం ద్వారా కార్పొరేట్ ప్రపంచాన్ని గుర్తించారు.ఈ సందర్భంగా హెచ్ఎంఏ కార్యదర్శి అల్వాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..అత్యంత నిర్మాణాత్మక,పారదర్శక విజేతలను ఎంపిక చేసిన జ్యూరీకి కృతజ్ఞతలు తెలిపారు.చిన్న తరహా వ్యాపారవేత్తలలో పోచంపల్లికి చెందిన చిట్టిమళ్ల పండు అనే యువ వ్యాపారవేత్తను గుర్తించడం ఈ పోచంపల్లి చీరలు ఇప్పటికీ మార్కెట్లో నిలబడేందుకు ఆయన చేసిన ప్రతిభ కారణమని వక్తలు ప్రశంసించారు .ఇక్కత్ టెక్నిక్లను కాపాడుతూ, మొత్తం చేనేతల జీవితాలు సుస్థిరం గా ఉండేందుకు కృషిచేశారు. 2025 హెచ్ఎంఏ వార్షిక అవార్డుల కార్యక్రమంలో అధ్యక్షుడు కె. చంద్రశేఖర్ మాట్లాడుతూ, నాయకత్వాన్ని ప్రోత్సహించడం, నైతిక వ్యాపార అలవాట్లను పెంపొందించడం, భారతదేశ ఆర్థిక, వ్యూహాత్మక వ్యవస్థను బలోపేతం చేయడంలో హెచ్ఎంఏ నిబద్ధతను ఈ కార్యక్రమం మరోసారి రుజువుచేసిందని, హెచ్ఎంఏ మాజీ అధ్యక్షులు మార్గదర్శకులుగా ఉంటూ తమ విజ్ఞానం, విజన్, నిరంతర మద్దతుతో హెచ్ఎంఏ డైనమిక్ సంస్థగా నేడు నిలబెట్టారంటూ..కృతజ్ఞతలు తెలిపారు.

# అగ్నిప్రమాదాలపై అవగాహన ఐసీసీసీ భవనంలో మాక్ డ్రిల్ విజయవంతం

సోమాజిగూడ/మేజర్ న్యూస్: బంజారాహిల్స్లోని ఐసీసీసీ భవనంలో సోమవారం ఉదయం సమగ్ర అగ్నిప్రమాద మాక్ డ్రిల్ను విజయవంతంగా నిర్వహించారు. టీజీ ఐసీసీసీ డైరెక్టర్ వి.బి. కమలాసన్ రెడ్డి, ఐపీఎస్ (రిటైర్డ్) ఆధ్వర్యంలో ఈ మాక్ డ్రిల్ చేపట్టారు.ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మునిసిపల్, ఎన్డీఆర్ఎఫ్, ట్రాఫిక్ మరియు లా అండ్ ఆర్డర్ పోలీస్ విభాగాలు, 108 అంబులెన్స్ సేవలు, హైడ్రా, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖ, వాటర్ వర్క్స్ తదితర ప్రభుత్వ విభాగాలు కలిసి పాల్గొన్నాయి. ఈ డ్రిల్ ద్వారా, భవనంలో పనిచేసే ఉద్యోగులు అగ్నిప్రమాదం వంటి అత్యవసర పరిస్థితుల్లో తగిన జాగ్రత్తలు ఎలా తీసుకోవాలో, స్వయం రక్షణ చర్యలు ఎలా చేపట్టాలో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా డైరెక్టర్ కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ, 83.26 మీటర్ల ఎత్తున్న ఈ భవనంలో అత్యవసర సమయంలో మంటలను అదుపులోకి తీసుకురావడమే ప్రాథమిక లక్ష్యమని చెప్పారు. ప్రతి ఫ్లోర్కి ఓ ఫైర్ మార్షల్, ఓ అసిస్టెంట్ నియమించినట్టు తెలిపారు. ప్రతి నెల మొదటి శనివారం ఇలాటి డ్రిల్ నిర్వహించాలని నిర్ణయించామని పేర్కొన్నారు.మాక్ డ్రిల్ను పరిశీలించిన హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ డీజీ శ్రీ సి.వి. ఆనంద్, ఐపీఎస్ మాట్లాడుతూ, మల్టీ-స్టోరీ భవనాల్లో ఫైర్ డ్రిల్లు తప్పనిసరి అని అన్నారు. అత్యవసర నిష్క్రమణ మార్గాలు, ఫైర్ అలారాల స్థానం, భద్రతా పరికరాల వినియోగంపై ఉద్యోగులకు స్పష్టత ఉండాలని ఆయన తెలిపారు. 7.5 ఎకరాల ప్రాంగణంలో నిర్మితమైన ఈ భవనం అత్యవసర వాహనాల రాకపోకలకు అనువుగా ఉందని వివరించారు. ప్రతి టవర్కు రెండు మెట్ల మార్గాలు ఉండటం వల్ల, లిఫ్ట్ ఉపయోగించకుండా సురక్షితంగా బయటకు రావడం సాధ్యమవుతుందని సూచించారు.డ్రిల్ సమయంలో, భవనంలోని ఉద్యోగులు



అలారం మోగగానే శాంతంగా బయలుదేరి, పొగ విస్తరించిన అనుభవాన్ని అనుకరించేందుకు వంగి లేదా నేలమీద పాకుతూ వెళ్లారు. అనంతరం అందరూ ఒక నిర్ణీత సురక్షిత ప్రదేశంలో గుమిగూడగా, హాజరు లెక్కింపు జరిగింది. అగ్నిమాపక సిబ్బందిఓ:లోనే సూచనలు, సూచనలను అందించారు.ఈ కార్యక్రమంలో అదనపు సీపీ (లా అండ్ ఆర్డర్) విక్రమ్ సింగ్ మాన్, డీసీపీ (స్పెషల్ బ్రాంచ్) అపూర్వ రావు, డీసీపీ వుష్ప, ఎన్డీఆర్ఎఫ్ ప్రతినిధి దామోదర్ సింగ్, డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ వెంకన్న తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఈ మాక్ డ్రిల్ ద్వారా, అగ్నిప్రమాదాల సమయంలో భద్రత చర్యలపై ఉద్యోగుల్లో మరింత అవగాహన పెరిగిందని నిర్వాహకులు పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి డ్రిల్లు నిర్వహిస్తామని వారు తెలిపారు.

# సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకల్లో జాగృతి అభ్యుదయ సంఘం వితరణ



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ శ్రీ వివేకానంద విద్యావికాస్ కేంద్రం వేదికగా నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల విధ్యార్ధుల నెల రోజుల వేసవి వేడుకల ముగింపు సంబరాలు సోమవారం జరిగాయి. సంబరాల్లో పాలు పంచుకున్న విధ్యార్ధినీ, విధ్యార్ధులకు జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ శృంగవరపు సామ్రాజ్యం జ్ఞాపకార్థం వారి కుమారుడు యస్. శ్రీనివాసరావు రానున్న విధ్యా సంవత్సరానికి గాను నోటు పుస్తకాలు, పెన్నులు, గోగినేని బాలాజీ జామెంట్రీ బాక్సులు వితరణ చేయడం జరిగింది. జాగృతి అభ్యుదయ సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్ సభాధ్యక్షతన జరిగిన ఈ వేడుకలకు అతిధులుగా ఎస్‌వివివికె అధ్యక్షులు అభినవ్, లైట్, మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ, వనస్థలి పెయింటర్స్ యూనియన్ ప్రతినిదులు, శ్యామలాదేవి, చేపూరి శంకర్, మెండెం లక్ష్మన్, గోపాల్ దాస్ రాము, తలారి గణేష్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా దాత శృంగవరపు శ్రీనివాస్ మాట్లాడుతూ అలుపెరుగని 16 సంవత్సరాల జాగృతి అభ్యుదయ సంఘం సేవలు అభినందనీయమన్నారు. జాగృతి నిస్వార్ధ సేవల్లో తాను కూడా భాగస్వామ్యం కావడం పట్ల సంతృప్తిగా ఉందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ముద్రించిన పలు కాలుష్య నివారణ అవగాహన గోడ పత్రికలను అతిధులు విడుదల చేశారు. ఈ వేడుకల్లో విధ్యార్ధులు నెల రోజులు నేర్చుకొని ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఎస్‌వివివికె మేనేజర్ వందన, బాబూరావు, శృంగవరపు సాయి, హర్షవర్ధన్, దారుణ్య, పలు నాటికల దర్శకులు శాంతారామ్, టీచర్లు హిమబిందు, జాన్సన్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.



# దాసరి వారి పెళ్లి వేడుకలో పాల్గొన్న బిఎన్‌రెడ్డినగర్ కార్పోరేటర్

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మొద్దు లచ్చిరెడ్డి



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి వ్యక్తిగత సహాయకుడు దాసరి మహేష్ - శ్రీజ వివాహం ఆదివారం బొంగులూరు లోని కళ్లెం జంగారెడ్డి గార్డెన్స్‌లో జరిగింది. వివాహ వేడుకకు కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## రాంబ్రహ్మం నగర్‌లో కార్పొరేటర్ శ్రవణ్ పర్యటన




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని రాంబ్రహ్మం నగర్ లో సోమవారం కార్పొరేటర్ శ్రవణ్ పర్యటించా రు. ఈ సందర్భంగా ఆయన స్థానికులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకు న్నారు. డ్రైనేజీ పైప్ లైన్ మరమ్మత్తు, రోడ్ల అపరిశుభ్రత, శానిటైజషన్, చెట్ల కొమ్మల తొలగింపు తదితర సమస్యలను పరిష్కరిం చాలని కోరారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేటర్, సర్కిల్ కార్యాలయంలో నిర్వ హించిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి, సిబ్బందిని కాలనీకి పంపారు.ఈ కార్యక్రమం లో సంజీవ్, ఆనంద్, నందుయాదవ్, బాబాన్ సింగ్, మురళి గౌడ్, ఆశ, లక్ష్మి, శ్రీనివాస్, పెంటయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 'ప్రజావాణి'లో..ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు: డీసీ రాజు

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యా దుల పరిష్కారానికి సత్వర చర్యలు తీసు కుంటామని మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిష నర్ రాజు అన్నారు. సోమవారం మల్కాజిగి రి సర్కిల్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నా రు. ఈ కార్యక్రమంలో తమకు మొత్తం 3 ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. ఇందులో శానిటేషన్ -1, ఎలక్ట్రికల్ విభాగా నికి సంబంధించి -2 ఫిర్యాదులు స్వీకరించి నట్లు డిసీ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గుండెపోటుతో హమాలి మృతి



జవహర్ నగర్, మేజర్న్యూస్ః జవహర్‌నగర్ మునిసపల్ కార్పోరేష న్‌లోని ఓరేషన్ దుకాణంలో సోమవారం ఉదయం బియ్యం సంచులు దించుతు గుండెపోటుకు గురై ఓలేబర్ మృతి చెందారు. కుటుంసభ్యులు, పోలీసుల కథనం ప్రకారం...జవహర్‌నగర్‌లోని సంతోష్‌నగర్‌కు చెందిన మేకపోగు మత్తయ్య(48) గత 12 సంవత్సరాలుగా హ మాలిగా పని చేస్తున్నాడు. ఆయనకు భార్య ఎస్తేరమ్మ, కూతురు శిరిష ఉన్నారు. కాగా సోమవారం ఉదయం 6.49 నిమిషాలకు జవహర్‌నగర్ బీజేఆర్‌నగర్‌లోని రేషన్ దుకాణంలో లారిలో వచ్చిన బియ్యం సంచులు దించుతున్న సమయంలో అకస్మాత్తుగా కుప్పకులాడు. తోటి హమాలీలు గ మనించి వెంటనే 108కు కాల్ చేశారు. వెంటనే అక్కడికి చేరుకున్న అంబులెన్స్ వైద్యులు పరిక్షించి చనిపోయాడని తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సైదయ్య తెలిపారు.

# హఫీజ్‌పేట డివిజన్‌లో సమస్యలను పరిష్కరించాలి

## ప్రజావాణిలో డీసీ మోహన్ రెడ్డికి బోయిని అనూష మహేష్ యాదవ్ వినతి




కొండాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ లో రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని, ముఖ్యంగా రోడ్లను ఆక్రమించడం వల్ల అంబులెన్స్, వాహనాలు పోయే పరిస్థితి లేదని బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ అన్నారు. అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చందానగర్ జీహెచ్ఎంసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ మోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనూష మాట్లాడుతూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. హఫీజ్ పేట్ డివిజన్ మొత్తం సమస్యలమయం అయ్యిందన్నారు. ఆయా సమస్యలను అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని అన్నారు. ఇకనైనా నాయకులు, అధికారులు మేలుకొని ప్రజల సమస్యలను పరిష్కరించే విదంగా పనిచేయాలని అన్నారు. లేని పక్షంలో ప్రజా పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పవన్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సమస్యలపై మేయర్‌కు వినతి పత్రం అందజేసిన జగదీశ్వర్ గౌడ్

మాదాపూర్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గంలో డివిజన్ల పరిధిలో పెండింగులో ఉన్న పనులు సంబంధిత అధికారులతో కలిసి పూర్తి చేసే విధంగా కృషి చేస్తున్నామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.సోమవారం హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి ని కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు,మాదాపూర్, హఫీజ్ పెట్, కొండాపూర్ డివిజన్ పరిధిలోని స్మశానవాటికల అభివృద్ధి పనులు,మంజీరా పైప్ లైన్ రోడ్డు,నల్లగండ్ల చెరువు అభివృద్ధి, నాలాల పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రేటర్ హైదరాబాద్ నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి నేతృత్వంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు నగర్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ హైదరాబాద్ నలుదిక్కుల చేపట్టాల్సిన



అభివృద్ధి పనులపై నిరంతరం జోన్ పరిధిలో సమీక్షలు నిర్వహి స్తున్నామని తెలిపారు.నిత్యం రద్దీగా ఉండే మంజీర రోడ్డు నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, ఇప్పటికే నియోజకవర్గ పరిధిలోని ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను స్టాండింగ్ కమిటీలో చర్చించి నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

# పెంపుడు జంతువులతో మానసిక ప్రశాంతత

### - జీవితంలో ఎదురయ్యే ఒత్తిడి, ఒంటరితనానికి దూరం

### - మార్స్, కామ్ సర్వేలో వెల్లడి

హైదరాబాద్, మేజర్ న్యూస్: పెంపుడు జంతువులతో మానసిక ప్రశాంతత కలుగుతుందని మార్స్, కామ్ సంయుక్తంగా నిర్వహించిన సర్వేలో వెల్లడైంది. ఈ సందర్భంగా మార్స్ పెట్కేర్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సలిల్ మూర్తి మాట్లాడుతూ వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన గ్లోబల్ కంపెనీ మార్స్ అన్నారు. పెంపుడు జంతువుల సంరక్షణ, ఫుడ్స్, స్నాక్స్ రంగాల్లో ప్రముఖంగా ఉందన్నారు. మానసిక ఆరోగ్య రంగంలో ముందున్న కామ్ తో కలిసి ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు నిర్వహించిన అతిపెద్ద సర్వే ఇదన్నారు. యూగవ్ నిర్వహించిన ఈ అధ్యయనం ఇరవై దేశాలలో ముప్పై వేల పెంపుడు జంతువుల యజమానులపై ఈ సర్వే సాగిందన్నారు. ఇందులో భారతదేశంలోని యజమానులపై ప్రత్యేకంగా విశ్లేషణ జరిగిందన్నారు. ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఈ లాభాలు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, జర్మనీ వంటి మార్కెట్లలో స్థిరంగా కనిపించాయని, భారతదేశం ప్రత్యేకంగా ఉందన్నారు. 92 శాతం మంది భారతీయ పెంపుడు జంతువుల యజమానులు స్క్రీన్ టైమ్ తగ్గిందని చెబుతుండగా, ప్రపంచ సగటు ఇది 74 శాతం మాత్రమేనన్నారు. 93 శాతం మంది పని సమయంలో నిత్యం బ్రేక్ తీసుకుంటామని (ప్రపంచ సగటు 77 శాతం) చెప్పారు. 82 శాతం మంది తమ పెంపుడు జంతువులతో మాట్లాడటంతో ఎంతో రిలాక్స్ అయ్యామని (ప్రపంచ సగటు 77% శాతం) పేర్కొన్నారు. 79 శాతం మంది భారతీయులు నిద్ర బాగా పడుతుందన్నారు. ఇది అమెరికాలో 55 శాతం, బ్రిటన్లో 43 శాతం మాత్రమేనన్నారు. 88 శాతం మంది భారతీయులు పెంపుడు జంతువుల వల్ల ఎక్కువగా ఆలోచించడాన్ని తగ్గించామని పేర్కొన్నారు. 76 శాతం మంది పెంపుడు జంతువుల వల్ల ప్రస్తుత క్షణాలను ఎంతో ఆస్వాదిస్తున్నట్లు, మనస్సు ఎంతో హాయిగా ఉందని తెలిపారు. ఈ గణాంకాలు భారతీయులు పెంపుడు జంతువులతో కలిగి ఉన్న అనుబంధం ఎంత లోతుగా ఉందో స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. పెంపుడు జంతువుల దత్తతను ప్రోత్సహించడం, అవగాహన పెంచే కార్యక్రమాల ద్వారా పెంపుడు జంతువులకు అనుకూలమైన భారతదేశాన్ని రూపొందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కామ్ చీఫ్ కంటెంట్ ఆఫీసర్ గ్రెగ్ జస్టిస్ మాట్లాడుతూ పెంపుడు జంతువులు మానసిక ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపుతోందని ఈ డేటా స్పష్టంగా చెబుతుందన్నారు. అందుకే ప్రపంచంలోని ప్రముఖ పెట్కేర్ సంస్థ మార్స్తో భాగస్వామ్యం అయ్యామన్నారు. కోట్లాది మంది తమ జీవనశైలిలో పెంపుడు జంతువులు శ్రేయస్సును ఎలా మెరుగుపరుస్తున్నాయో? సంతోషంగా పంచుకుంటూ, విభిన్నమైన మానసిక ఆరోగ్య మద్దతు మార్గాలను వెలుగులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. శాస్త్రీయ ఆధారిత సాధనాలు, మద్దతు కంటెంట్ ద్వారా, ఇన్స్పైరింగ్ హ్యూమన్-యానిమల్ అనుబంధం వల్ల కలిగే లాభాలను ఎంతో మంది ప్రజలు, వారి జంతువులు అనుభవించేందుకు సహాయపడుతున్నామని తెలిపారు. ఈ సర్వే ద్వారా మార్స్, కామ్ మధ్య దీర్ఘకాలిక గ్లోబల్ భాగస్వామ్యం ప్రారంభమైందన్నారు. కొత్త కంటెంట్ కలెక్షన్ కామ్ యాప్లో అందుబాటులో ఉందన్నారు. ఇందులో గైడెడ్ మెడిటేషన్లు, నిద్ర, హ్యూమన్-యానిమల్ బాండ్కి ప్రేరణగా రూపొందించిన మైండ్ఫుల్నెస్ టూల్స్ తదితర అంశాలు ఉన్నాయన్నారు. ఈ అధ్యయనం ఆన్లైన్ ద్వారా నిర్వహించామని పేర్కొన్నారు. ప్రతీ దేశంలో ఉన్న కుక్కలు, పిల్లులను పెంచే 18 ఏళ్లు పైబడిన యజమానుల ప్రాతినిధ్యంకు అనుగుణంగా ఫలితాలను తయారు చేశామన్నారు.

## నూతన మంత్రులకు సోమాజిగూడ డివిజన్ నాయకుల శుభాకాంక్షలు

సోమాజిగూడ/మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో నూతనంగా మంత్రి పదవిని చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ మరియు శ్రీహరి ముదిరాజ్ లకు సోమాజిగూడ డివిజన్ నాయకులు హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సోమాజిగూడ డివిజన్ అధ్యక్షుడు నారికేళ నరేష్ కుమార్ , బేగంపేట డివిజన్ నేత బేగంపేట రమేష్ , యువ నాయకులు దినేష్, సుభాష్, మనోహర్ తదితరులు పాల్గొని నూతన మంత్రులకు తమ అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అడ్లూరి లక్ష్మణ్ మరియు శ్రీహరి ముదిరాజ్ లు ప్రజల సమస్యలపై కృషి చేస్తూ సామాజిక న్యాయాన్ని నిలబెట్టే విధంగా పనిచేయా లని ఆకాంక్షిస్తున్నాం అని పేర్కొన్నారు.

## పి.చంద్రిక ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో మహిళా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం



హఫీజ్ పెట్,మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్షురాలు పి.చంద్రిక ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆల్కలాంబ, తెలంగాణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మొగలి సునీత రావు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు శ్రీజ్యోతి పామేన ఆదేశాల మేరకు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 12 డివిజన్స్ లో మహిళా కాంగ్రెస్ డివిజన్స్, బ్లాక్, మండల కమిటీలు పూర్తిచేసుకుకోవడం జరిగిందన్నారు. బూత్ కమిటీ బలోపేతం దిశగా అడుగులు వేస్తూ మహిళా కాంగ్రెస్ ముందుకు వెళుతూ ఉంద న్నారు. రానున్న స్థానికసంస్థ ఎన్నికలలో మహిళా కాంగ్రెస్ ఒక ముఖ్య పాత్ర వహించాలని దానికి ప్రతి నెల మొదటి వారంలో జిల్లాస్థాయి ఎగ్జిక్యూటివ్ కమిటీ మీటింగ్ తోపాటు నాయకత్వ శిక్షణా తరగతులు వహించనున్నట్లు పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ ఏ, బ్లాక్ బి అధ్యక్షురాళ్లు శ్రీదేవి, భాగ్యలక్ష్మి, జిల్లా సెక్రెటరీ రాణి, డివిజన్ అధ్యక్షురాళ్లు వి.రాజ్యలక్ష్మి, విమల, కే. లక్ష్మి, శ్రీజ్యోతి, సుప్రజా, కమిటీ సభ్యులు జి.జ్యోతి, కే. సౌందర్య, వై. నాగలక్ష్మి , కరు ణశ్రీ, పద్మ, గాయత్రి, కృష్ణకుమారి, విజయలక్ష్మి, మౌనిక, స్వప్న, సంధ్య పాల్గొన్నారు.

## దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించాలి
## కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అభయాంజనేయ సహిత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవపేతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ సభ్యులకు కూన శ్రీశైలం గౌడ్ సూచించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం, ఉషోదయ కాలనీలో శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ అభయాంజనేయ సహిత శ్రీ కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో దశమ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా విచ్చేయాలని సోమవారం ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అలియా కమిటీ సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవాల్లో పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## హెల్త్ క్యాంప్



ముషీరాబాద్ మేజర్న్యూస్ : ఆర్టీసీ క్రాస్ రోడ్ లోని పట్టాభి టవర్స్ లో నెస్టోరియా ఒరియా ఫౌండేషన్ మరియు వాసన్ కేర్, అపోలో హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముషీరాబాద్ శాసనసభ్యులు ముఠాగోపాల్ పాల్గొని హెల్త్ కంపెనీ ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలు ఇటువంటి హెల్త్ క్యాంప్లను సద్వినియం చేసుకోవాలని ఆయన సందర్భంగా కోరారు ఈ కార్యక్రమంలో రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు శంకర్ ముదిరాజ్, మీడియా ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, ఫౌండేషన్ చైర్మన్, వీరలక్ష్మి, గూడూరి శ్రీనివాస్, సిఎస్ ఆ లెటర్ రావు, రవి అయకరి, గంగాధర్ రావు, వంశీ రామరాజు, జి ఆర్ సుజాత తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధిలో శేరిలింగంపల్లి డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చి దిద్దుతా

## కార్పొరేటర్ రాగం



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : ఆదర్శ్ నగర్ స్థానిక ప్రజలు ఎదోర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. సోమవారం శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ లో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు పనులను జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. డ్రైనేజీ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. డ్రైనేజీ సమస్యను పరిష్కరించిన వెంటనే సీసీ రోడ్డు పనులను ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అభివృద్ధి పనులు నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని, అధికార యంత్రాంగం నిత్యం పనులను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులు అధికారులతో పాటు ప్రజలు దృష్టిసారించాలని కోరారు. అధికారులు, ప్రజలు, ప్రజా ప్రతినిధుల సమిష్టి కృషి, నిర్ణయాలతో డివిజన్ లో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధి లో ఆదర్శవంతమైన డివిజన్ గా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమదాస్, ఆదర్శ్ నగర్ కాలనీ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, బావునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, సత్యనారాయణ, రమేష్, నరసింహారెడ్డి, కృష్ణ గౌడ్, సత్యం, నరసింహ, పవన్, స్థానిక వాసులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోవాలి

## జోనల్ కమిషనర్‌కు కాలనీ వాసి ఫిర్యాదు



హయత్‌నగర్, మేజర్‌న్యూస్: గ్రేటర్హైదరాబాద్మున్సిపల్కార్పొరేషన్(జీహెచ్ఎంసీ) ఎల్బీనగర్జోన్పరిధిలోని హయత్నగర్సర్కిల్.. మన్సూరాబాద్డివిజన్లో ఓ అక్రమ నిర్మాణంపై స్థానికులు సోమవారం జోనల్కమిషనర్హేమంత్కేశవ్పాటిల్కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం.. డివిజన్పరిధిలోని..చింతలకుంట.. ఆగమయ్య కాలనీ ..కేఎల్ఎం షాపింగ్మాల్సమీపంలో రోడ్డు నంబర్1 , ఇంటి నంబర్55983/69 లో 20 ఏండ్ల కిందట జీ ప్లస్వన్ అనుమతితో నిర్మించారు. అప్పటిలోనే అదనంగా జీ ప్లస్టు అంతస్థులను అనుమతిలేకుండా నిర్మించారు. ఇప్పుడు అదే బిల్డింగ్పై ఇంటి యజమాని ఎలాంటి సెట్బ్యాక్లేకుండా మరో రెండు అంతస్తులు నిర్మిస్తున్నారు. జీహెచ్ఎంసీ సిబ్బంది నిర్మాణ దశలో యజమానిని పనిని ఆపమని కోరినా.. ఆపలేదు. అలాగే నిర్మాణం కొనసాగిస్తున్నారు. ఇప్పటికే సెంట్రింగ్, మరియు ఫిల్లర్ల పనులు పూర్తయ్యాయి. 20 ఏండ్ల కిందటి నిర్మాణం కావడం.. దానిపై ఉన్న ఇనుప పిల్లర్రాడ్లు దెబ్బతిని ఉండడంతో ప్రమాదకరమని స్థానికులు వాపోతున్నారు. అలా భవనం నిర్మించినట్లయితే కూలిపోయే ప్రమాదం ఉందని స్తానికులు వాపోయారు. అదే కాకుండా ప్రస్తుతం అదే బిల్డింగ్లో గర్ల్స హాస్టల్ నడిపిస్తున్నారు. నిర్మాణ సమయంలో ఏదైనా జరగరానిది జరిగితే.. బాలికలు ప్రాణాలకు కూడా ముప్పు పొంచి ఉంది. అలాగే బిల్డింగ్నిర్మాణ దశలో వ్యాపించే దుమ్మును నివారించడానికి తెరలు కూడా ఏర్పాటు చేయలేదు. పక్కన ఉన్న ఇళ్లకు కాంక్రీట్ పడే ప్రమాదం ఉంది.అందుకే సదరు అక్రమ నిర్మాణాన్ని అడ్డుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ జోనల్కమిషనర్, అధికారులను స్థానికుడైన పులిపలుపుల ఆనందం కోరారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు చొరవ తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రజా సమస్యలకు సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిశీలించి పరిష్కరించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కదిరవన్ పలనీతోకల్సి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో 150 దరఖాస్తులను వచ్చినట్లు,ఆర్జీదారుల దరఖాస్తుల్లో పేర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సమస్యలను పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.ఓ. వెంకటాచారి, డిఎంహెచ్.ఓ డా. వెంకటి,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, కార్పొరేషన్ల ఈ.డి.లు రమేష్, జి. ఆశన్న, ఆర్. కోటాజీ, ఇలియాస్ మహ్మద్,ఏ.డి. రాజేందర్, ఎల్.డి.ఎం. సుబ్రమణ్యంతోపాటు వివిధ శాఖల జిల్లా అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్



హయత్నగర్, మేజర్న్యూస్: డ్రగ్స్ కొనుగోలు చేసి విక్రయించడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని ఎల్బీనగర్ ఎస్ఓటీ పోలీసులు, ఎల్బీనగర్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి అరెస్ట్ చేశారు. సీఐ వినోద్ కుమార్ వివరాల ప్రకారం.. హయత్ నగర్ ఆనంద్ నగర్ కాలనీలో నివసించే మహమ్మద్ ఖాసిముద్దీన్ రియల్ ఎస్టేట్ ఏజెంట్ గా పనిచేస్తుంటాడు. ఈక్రమంలో బెంగళూరుకు చెందిన సౌరాయ్ సంతోష్ వద్ద నుంచి 17 గ్రాముల ఎండీఎంఏ మత్తు పదార్థాలను కొనుగోలు చేశాడు. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితుడిని సరూర్నగర్ ఇండోర్ స్టేడియం పక్కన గవర్నమెంట్ పెట్రోల్ బంకు వద్ద సోమవారం అరెస్ట్ చేశారు. సౌరాయ్ సంతోష్ పరారీలో ఉన్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# మానవతా విలువలను కాపాడుకోవాలి



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :సమాజంలో మానవతా విలువలు తగ్గుతున్నాయని, వాటిని కాపాడడం కోసం కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలను సంస్కృతి, సాంప్రదాయాల వైపు తీసుకెళ్లడం సంతోషదాయకమని తెలంగాణ రాష్ట్ర తొలి శాసనసభాపతి , శాసనమండలి సభ్యుడు సిరికొండ మధుసూదనాచారి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఉజ్వల సామాజిక స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో 'సకల కళావైభవం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిరికొండ మధుసూదనాచారి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ మలిదశ ఉద్యమంలో కవులు, కళాకారులు ప్రముఖ పాత్ర పోషించారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మరుగున పడిన కలలను వెలికి తీసి ప్రోత్సహించారని తెలిపారు. అనంతరం వివిధ రంగాలలో సేవలందిస్తున్న వారికి ఐకాన్ అవార్డుల ప్రధానం చేశారు. ప్రముఖ సంఖ్యాశాస్త్ర నిపుణుడు దైవజ్ఞ శర్మ సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో రామ ఆగ్రో టెక్ ఇండియా డైరెక్టర్ అనిల్ యాదవ్, ప్రముఖ సినీనటి రాగిణి, బీజేవైఎం సోషల్ మీడియా కన్వీనర్ గౌతమ్ వెలివేటి, ధర్మశాస్త్ర పీఠం వ్యవస్థాపక అధ్యక్షుడు రుద్ర కోటేశ్వరరావు, గురుస్వామి డాక్టర్ బి .ఈశ్వరయ్య , సంస్థ అధ్యక్షురాలు ఎం. లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ కోర్టులో కోఆర్డినేషన్ మీటింగ్



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్నగర్ 14వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో సోమవారం కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి సల్మా ఫాతిమా మాట్లాడుతూ దీనెల 14వ తేదీ న జాతీయ లోకదాల జరగనుందని, కేసుల గురించి కక్షిదారులకు అవగాహన కల్పించి రాజి కుదిరిచాలని సూచించారు. కార్యక్రమంలో వనస్థలిపురం ఎసిపి, కాశిరెడ్డి, వనస్థలిపురం ట్రాఫిక్, సి ఐ గట్టుమల్లు , హయత్ నగర్ సీఐ,నాగరాజ్ గౌడ్ వనస్థలి పురం సీఐ,మహేష్ గౌడ్, అబ్దుల్లా పూర్మెట్,సీఐ అశోక్ రెడ్డి,ఎస్హెచ్వోలు, ఏసీపీ లావణ్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య

విలేకరులు కావలెను

కావలసిన సెంటర్లు

ఎల్.బి. నగర్ జోన్ ఇన్‌ఛార్జ్,

సరూర్‌నగర్ మునిసిపాలిటీ రిపోర్టర్లు

ఆసక్తిగల అభ్యర్థులు

సిటీ ఇన్‌ఛార్జ్: నాగభూషణం, హెచ్.ఆర్.

9494662279

నంబర్‌ను సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం

Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# హైదరాబాద్‌లో మాన్సూన్ రెగట్టా షురూ

## తొలి రోజు తెలంగాణ సెయిలర్ల సత్తా



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాద్ లోని హుస్సేన్ సాగర్లో 16వ ఎడిషన్ మాన్సూన్ రెగట్టా సోమవారం ఉత్సాహంగా ప్రారంభమైంది. మొత్తం ఏడు విభాగాల్లో 127 మంది సెయిలర్లు ఈ పోటీలలో పాల్గొంటున్నారు. తొలి రోజు ఆహ్లాదరకమైన వాతావరణంలో తెలంగాణ సెయిలర్లు సత్తా చాటారు. అండర్–19 మిక్స్డ డబుల్ క్లాస్లో తనుజా కామేశ్వర్‌శ్రవణ్లు పూర్తి ఆధిపత్యం చెలాయించారు. తొలిమూడు రేసులనూ గెలుచుకుని అగ్రస్థానంలో నిలిచారు. ఇదే విభాగం లో రాష్ట్రానికే చెందిన దీక్షిత కొమ్మరవెల్లి గణేష్ పీర్కట్ల రెండో స్థానంలో నిలిచారు. సబ్–జూనియర్ బాలుర విభాగంలో లోకల్ సెయిలర్ రిజ్వాన్ మహమ్మద్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానం లో నిలిచి ఆకట్టుకున్నాడు. తమిళనాడుకు చెందిన కృా ఎష్ణ రెండో స్థానంలో ఉన్నాడు. బాలికల విభాగంలో లాహిరి కొమరవెల్లి తమిళనాడుకు చెందిన శ్రేయ కృాఎష్ణకు గట్టి పోటీ ఇచ్చింది. తొలి రెండు రేసుల్లో చివరి వరకు ఆధిక్యంలో నిలిచినప్పటికీ లాహిరి స్వల్ప తేడాతో రెండో స్థానంతో సరిపెట్టుకుంది. అగ్రస్థానంలో నిలిచిన శ్రేయ ఆసియా, ప్రపంచ చాంపియన్షిప్లో శ్రేయ కృాఎష్ణ ఫేవరెట్గా ఉంది. లాహిరి త్వరలో మలేసియాలో జరిగే లాంగ్కావి యూత్ ఇంటర్నేషనల్ పోటీలకు వెళ్లనుంది. ఇక, అండర్–19 జూనియర్స్ 29ఇఆర్ స్కిఫ్ క్లాస్లో గోవాకు చెందిన నేవీ యూత్ టీమ్ (ఎన్వైఎస్సీ): ఆటగాళ్లు కార్తీక్ కొర్రోల, హ్యాఎదయ్ రెండు రేసులు గెలిచి ఆధిపత్యం చెలాయించారు. బాలుర అండర్–19 లేజర్ ఫ్లీట్లో ఎన్వైఎస్సీ గోవాకే చెందిన శరణ్య యాదవ్ మూడు రేసులూ గెలిచి అగ్రస్థానంలో నిలిచాడు.

**తొలి రోజు ఫలితాలు :**

**సబ్ జూనియర్స్ బాలికలు:** శ్రేయ కృాఎష్ణ (తమిళనాడు),2 పాయింట్లు, లాహిరి కొమరవెల్లి (తెలంగాణ): 4 పాయింట్లు, చంద్రలేఖ తర్తారీ (తెలంగాణ): 14 పాయింట్లు

**సబ్ జూనియర్ బాలురు:** రిజ్వాన్ మహమ్మద్ (తెలంగాణ): 7 పాయింట్లు , కృాఎష్ణ (తమిళనాడు): 8 పాయింట్లు , రవి నాయక్ (తెలంగాణ):10 పాయింట్లు



**జూనియర్స్ అండర్–19 మిక్స్డ డబుల్స్:** తనుజా శ్రవణ్ (తమిళనాడు): 2 పాయింట్లు, దీక్షిత గణేష్ (తమిళనాడు): 4 పాయింట్లు, సమ్యాఎద్ధిపార్థ్ (మధ్యప్రదేశ్): 5 పాయింట్లు,

**జూనియర్స్ అండర్–19 బాలుర స్కిఫ్స్:** హ్యాఎదయ్ కార్తీక్(ఎన్వైఎస్సి గోవా):2 పాయింట్లు, విక్రమ్ శివమ్ (ఎన్వైఎస్సీ గోవా): 4 పాయింట్లు , అజయ్ గజ్జి సత్యం ఝూ(ఎన్వైఎస్సీ గోవా): 5 పాయింట్లు,

**అండర్–18 లేజర్ బాలురు:** శరణ్య జాదవ్ (ఎన్వైఎస్సీ గోవా):2 పాయింట్లు, రామకాంత్ (ఎన్వైఎస్సి గోవా): 3 పాయింట్లు వాసు చంద్రవంశీ (ఎన్ఎస్ఎస్ భోపాల్, మధ్యప్రదేశ్): 4 పాయింట్లు

# కవయిత్రి 'స్వాతి'కి వంశీ పురస్కారం!



ముషీరాబాద్,మేజర్న్యూస్ :'సిరితలపుల శతకం'– కవయిత్రి స్వాతి జంగా (సింగపూర్)తొలి ఆటవెలది పద్యరచన. సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఉంటూ పద్యరచన నేర్చుకని ఈ కవిత్వాన్ని స్వాతి రాయడం విశేషం. 2022లో అక్కడ విడుదలైన ఈ కవిత్వాన్ని నేడు ఇక్కడ తొలిసారి వంశీ విజ్ఞానపీఠం వేదికపై చిక్కడపల్లి త్యాగరాయగానసభలోఆవిష్కరించారు. అమ్మప్రేమ,బాల్యం,స్నేహితులు,ప్రేమ,కుటుంబ బంధాలు ...ఇలాపలు అంశాలపై ఆమె పద్యాలు రాసారు.'వంశీ ప్రవాస భారతీయ సాహితీపురస్కారాన్ని' ఈ సందర్భంగా సంస్థ ఆమెకు బహుకరించి ఆత్మీయంగా సత్కరించారు. వేగ్నేశ ఫౌండేషన్ వికలాంగుల సంక్షేమ సంస్థకు అమెరికాలో మూడు నెలల పాటు పాటలు పాడి నిధులు సేకరించిన వైయస్ రామకృష్ణ బృందం ఈ వేదికపైపాటలను పాడి అలరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పూర్వ కేంద్రమంత్రి డా.సముద్రాల వేణుగోపాలాచారి హాజరయ్యారు. డా.వోలేటిపార్వతీశం,డా.కేవీ కృష్ణకుమారి,వాణి ఉప్పుల,శ్రీపేరి–అతిథులుగా హాజరై స్వాతిని అభినందించారు.

# నగర పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్‌ను కలిసి ఘనంగా సత్కరించిన హెస్.ఎస్.సి.ఎస్. ప్రతినిధులు




సిటీబ్యూరో,మేజర్న్యూస్ః హైదరాబాద్ నగర పోలీస్ కమీషరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల అమ్మకాలు,డ్రగ్స్ తర లింపుపై నగర పోలీసు కమీషనర్ సి.వి. ఆనంద్ ఉక్కుపాదం మోపడం, యువత మాదక ద్రవ్యాల బారిన పడకుండా తగిన అవగాహన కల్పించి,వారిని మంచి మార్గంలోకి తీసుకువచ్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నందుకుగాను దుబాయి దేశం పోలీసులు నిర్వహించిన వరల్డ్ పోలీస్ సమ్మిట్ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్‌కు "ఎక్సలెన్స్ ఇన్ యాంటీ–నార్కొటిక్స్ అవార్డును అందుకున్న సందర్భంగా హైదరాబాద్ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ (హెచ్.సి.ఎస్.సి.) సెక్రెటరి జనరల్ సి. శేఖర్‌రెడ్డితోపాటు ఇతర ప్రతినిధి బృందం ప్రశాంత్‌కుమార్,శ్రీకాంత్, ప్రవీణ్ తంగళ్ళ,నగర అదనపు కమీషనర్ విక్రమ్ సింగ్ మాన్‌లు మర్యాదపూర్వకంగాకల్సి శాలువాకప్పి,పూలబోకే అందజేసి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

# యుపిఏస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షను విజయవంతంగా నిర్వహించిన సిబ్బందికి అభినందనలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః యుపిఏస్సీ ఇంజనీరింగ్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షకు ఏక్కడ ఏలాంటి లోటుపాట్లు లేకుండా సమర్ధవంతంగా నిర్వహించి విజయవంతం చేసినందుకు జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి ప్రత్యేకంగా జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికార,సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. ఈ సమావేశంలో యుపిఏస్సీ అబ్జర్వర్ అండర్ సెక్రెటరి సి. లక్ష్మి శ్రీనగేష్,ఏ.సి.పి. బాస్కర్, సూపర్‌వైజర్లు,ఎల్.ఐ.ఓస్.,సూపర్‌వైజర్లు,రూట్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# డా.ఎస్. ముజీబ్‌హుస్సేనీని సత్కరించిన నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం

## జాయింట్ డైరెక్టర్ పెన్షన్ పేమెంట్ యూనిట్ నూతన ప్రతినిధులు

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా జాయింట్ డైరెక్టర్ పెన్షన్ పేమెంట్ యూనిట్ ఆఫీస్ నూతన కార్యవర్గం ప్రతినిధుల బృందం సోమవారం మర్యాద పూర్వకంగా టి.ఎన్.జి.ఓ.యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్. ముజీబ్‌హుస్సీనికల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముజీబ్‌హుస్సేనీకూడ నూతన కార్యవర్గాన్ని అభినందించారు.




# మార్కులే కాదు బాలల సంపూర్ణ వికాసం ముఖ్యం–ప్రొ.కోదండరాం



ముషీరాబాద్,మేజర్న్యూస్ :ముషీరాబాద్,మేజర్న్యూస్ : మార్కులే ముఖ్యం కాదని, బాలల సంపూర్ణవికాసం ముఖ్యమని ఎమ్మెల్సీ ప్రొ.కోదండరాం పేర్కొన్నారు. చదువుతోపాటు వారికి ఇష్టమైన రంగంలో ఎదిగేందుకు పారెంట్స్ సహకరించాలని, చదువు సరిపడనపుడు తమకు ప్రతిభ ఉన్న రంగంలో కెరీర్ పెంచుకునేలా సహకరించాలని కోరారు. టెన్త్‌లో ప్రతిభచూపిన విద్యార్థులను ఆయన అభినందించారు.రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం (తెలంగాణ) యువజన విభాగం ఆధ్వర్యంలో7 పదోతరగతిలో7 అధిక మార్కులు సాధించిన 250మంది విద్యార్థులకు ప్రతిభాపురస్కారాలను బిర్లా ప్లానిటోరియం భాస్కర్ ఆడిటోరియంలో ప్రదానం చేసారు. గత 11యేళ్ళుగా సంస్థ ఈ పురస్కారాలను అందిస్తుందని తెలిపారు.పెద్దభట్ల భరత్ (యువజన సంఘం అధ్యక్షులు), కడపల్ల సోమేశ్వర్(ప్రధానకార్యదర్శి) ఈ వేడుకను సమన్వయం చేసారు.నాయికోటి మహేశ్, టి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.పటోళ్ళసంగమేశ్వర్ (సంఘం అధ్యక్షులు) విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.పి.ఉమామహేశ్వరి,ఎం.సోని,అంకిత,ప్రణయ, హర్షిత,,తేజస్విని,హరణ్య,క్రిషిక,,కే.మహదేవ్,,శ్రీవాణి,.పంతులశరణ్య,హన్సిక, రుద్రశెట్టి.గీతికాశ్రీ,పులిమశెట్టి ఓంకారేశ్వర్ –తదితరులు ప్రతిభాపురస్కారాలను అందుకున్నారు.

# బేగంపేట్ ప్యాట్నీ కాంప్లెక్స్‌వద్ద ఆక్రమణలను తొలగించిన హైడ్రా అధికార బృందం



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః బేగంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో హైడ్రా బృందం,బేగంపేట్ టిటిఐ సమీపంలోని నాలాకు అనుకుని ఉన్న పట్నీ కాంప్లెక్స్‌వద్ద అక్రమంగా ఆక్రమణలను తొలగించారు. ఈ పనుల సమయంలో ఒక అల్ల నేరుడు చెట్టు, రావి చెట్టు ప్రమాకరమైన స్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. సంబంధిత అధికారులనుంచి అవసరమైన అనుమతులు తీసుకున్న అనంతరం ఈ రెండు చెట్లను వేటా ఫౌండేషన్ సహకారంతో విజయవంతంగా మరో చోటికి తరలించారు. ఈ కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు ఎంతో నిబద్ధతతో వ్యవహరించి, విజయవంతం చేశారు. ఈ కార్య క్రమంలో నగర ట్రాఫిక్ నార్త్ జోన్ ట్రాఫిక్ –1 ఏ.సి.పి. జి. శంకర్‌రాజు, కంటోన్మెంట్ బోర్డు సూపరింటెండెంట్ దేవేందర్, బేగంపేట్ ట్రాఫిక్ః ఇన్‌స్పెక్టర్ ఏ. రమేష్,ఆర్.ఎస్.ఐ. ఏ. ఆశోక్‌రెడ్డి, పి. శ్రీధర్ తదితరులుపాల్గొన్నారు.